SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 244

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* సిద్ధమకరధ్వజ *
అరిమిరుంగిన అలసట అవి అణగిపోక్క పిదుపున అవయవమునకు ఉత్తేజమును కలిగించును
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా — 1

విజయవాడ, బుధవారం 8-12-1965 THE ANDHRA PATRIKA MORNING * * 4 పుటలు : 8 పైసలు

వీలైనంత మేరకు ఆహార ధాన్యాల దిగుమతికి ప్రభుత్వం కృషి

దిగుమతులనపడంప్రజలప్రాణాలతో చెలగాటమేనని సుబ్రహ్మణ్యం హెచ్చరిక

అమెరికానుండి ఏదివచ్చినా తప్పుపట్టే స్వభావం తగదని ఆహారమంత్రి హితవు

న్యూఢిల్లీ, డిసెంబరు 7 :

ఆహారరంగంలో ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు పి ఎల్. 480 ఒప్పందం క్రింద కాని, మరే విధంగా కాని సాధ్యమయినంతమేరకు ఆహారధాన్యాలు దిగుమతి చేసుకొనేందుకు కృషి చేస్తున్నట్టు కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఆహారపరిస్థితిపై నాలుగురోజుల చర్చను శ్రీ సుబ్రహ్మణ్యం ముగిస్తూ, దిగుమతులు నిరాటంకంగా కొందరు సభ్యులు చేసిన సూచనను ప్రభుత్వం అంగీకరించలేదని, ఈ సూచనకు అమోదించినట్లయితే మరుక్షణం దేశప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లవుతుందని, తాను అందుకు సిద్ధంగా లేనని ఆయన అన్నారు.

ఆల్మగోరవం ఫణంగా పెట్టవలసిన పరిస్థితి ఏర్పడినా, తాను దేశప్రజల జీవితాలకే ఎక్కువ ప్రాముఖ్యమిస్తానని, మొదట వారి జీవనాలు కాపాడవలసి వున్నదని ఆయన చెప్పారు.

ఇప్పుడిలు వున్నప్పటికీ ప్రతినెలా అయిదు లక్షల టన్నుల చొప్పున పి. ఎల్. 480 ఒప్పందంక్రింద దిగుమతులు కొనసాగుతున్నవి. ఈ పరిమాణం పెరుగుతుందో లేదో ఇప్పుడు జోస్యంచెప్పలేనని, అయితే నైరుతి రుతుపవనాల వైఫల్యం కారణంగా భారత్‌లో ఆహారపరిస్థితి క్లిష్టంగావున్న విషయం అమెరికాకు తెలుసునని ఆయన అన్నారు.

పి ఎల్ 480 దిగుమతులపై వచ్చిన విమర్శలకు సంబంధించి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావిస్తూ, అమెరికానుంచి ఏది వచ్చినా తప్పెననే భావం కొందరు భారతప్రజలలో నెలకొని వున్నదని, వీరు పక్షపాతరహితమైన నిర్ణయం తీసుకొనేస్థితిలో లేరని, అయితే ప్రభుత్వం మాత్రం దేశశ్రేయస్సుకు ఉత్తమమైనదిగా వ్యవహరిస్తున్నదని ఆయన చెప్పారు.

ఎవరూ ఎత్తిడినైనా తట్టుకోవలసిన ప్రభుత్వానికి ఒకటి, దేశశ్రేయస్సుకు భంగం కలుగుతుందనే ఎట్టి నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోబోదని ఆయన అన్నారు. అయితే దేశశ్రేయస్సులో అనుబంధమైన వత్తిడి ఏదైనా వస్తే ప్రతిఘటనకు ఎదురు నిలుచుండడం జరుగుతుందని ఆయన వివరించారు.

ఎంచవల్ల వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని మంత్రిత్వశాఖ, ప్రణాళికా సంఘం ఆమోదించినదని, విదేశీ మారక ద్రవ్యంతో సహా తగురెటాయింపుల విషయంలో ఈ వ్యవసాయ కార్యక్రమానికి రక్షణ కార్యక్రమాలతో సమాన ప్రాతినిధ్యం ఇవ్వడం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

అధికోత్పత్తికి దిగుబడులు చాలముఖ్యం కనుక నాల్గవ ప్రణాళిక ఫలితం 24 లక్షల టన్నుల నత్రజని ఎరువులు, 24 లక్షల టన్నుల పొటాషియం ఎరువుల ఉత్పత్తిస్థాయికి చేరుకొనేందుకు నిర్దిష్టమైన నిర్ణయాలు గైకొనబడినవని ఆయన అన్నారు.

ప్రస్తుతం వున్న ఎరువుల కర్మాగారాలు పూర్తి ఉత్పత్తి శక్తి మేరకు పని చేసేందుకు అవసరమైన ముడిసరుకు దిగుమతి కొనసాగుతుందని, మారక ద్రవ్యాన్ని రేటాయించవలసి వున్నదని, స్వదేశంలో ఉత్పత్తి పెంపొందే వరకు ఎరువుల దిగుమతికి విదేశీ మారక ద్రవ్యం కేటాయించడం అవసరమని ఆయన చెప్పారు.

వచ్చేఖరీఫ్ పంటకాలు 150 వేల టన్నుల నత్రజని ఎరువులు దిగుమతి చేసుకునేందుకుగాను అర్థిక మంత్రిత్వ శాఖ 20 కోట్ల రూపాయల విలువగల విదేశీ మారక ద్రవ్యం మంజూరు చేసిందని, ఒక ప్రశ్నకు

(మిగతా 3 వ పేజీలో)

లోక సభలో ఆహార పరిస్థితిపై ప్రతిపక్షాల తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, డిసెంబరు 7—ప్రభుత్వ ఆహార విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన తీర్మానాలను లోక్ సభ నేడు పెద్ద మెజారిటీతో వ్యతిరేకించింది. ఈ విషయంపై స్వతంత్ర పార్టీ ప్రవేశపెట్టిన తీర్మానం 133—22 వోట్ల తేడాతో తోసి పుచ్చబడ్డ జరిగింది.

దక్షిణాదిలో ఆహారపరిస్థితి

11వ తేదీన ముఖ్యమంత్రులచర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 : దక్షిణాదిలో ఆహారపరిస్థితిని గురించి చర్చించి, నిర్దిష్ట పైన నిర్ణయాలు తీసుకొనేందుకై దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు డిసెంబర్ 11 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమవుతారని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో తెలిపారు.

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ సమావేశానికి హాజరవుతారు.

మద్రాసు రాష్ట్రంలో ఇటీవల వర్షాలు కురుస్తున్నందుకు శ్రీ సుబ్రహ్మణ్యం విచారం తెలుపుతూ, అభ్యర్థియ్యే బియ్యం నిల్వలు తక్కువ కనుక బియ్యం వాడకాన్ని నిషేధించడం—తేలిక ప్రజలు బియ్యం వాడకం తగ్గించాలని కోరారు.

ఈ సంధర్భాలను వేలెత్తి చూపించకోలేదు. సమావేశం తేదీని గురించి మాస్కో, న్యూఢిల్లీ, రావల్పిండి మధ్య నేడో రేపో అధికార ప్రకటన జరుగుతుంది.

ఆసియాలోని రెండు కమ్యూనిస్టేతర దేశాల మధ్య రష్యా మొదటిసారిగా సమావేశం నిర్వహించడం వల్ల తాష్కెంట్ సమావేశానికి ప్రాముఖ్యాన్ని యిస్తున్నారు.

భారత రాయబారి శ్రీ కౌల్, తాష్కెంట్ సమావేశం గురించి భారత ప్రభుత్వంలో మంతనాలు జరిపేందుకు నిమిత్తం రేపు ఢిల్లీ బయల్దేరి వెడుతున్నారు. ఒకవారం రోజుల తర్వాత తిరిగివస్తారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 : భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు జనవరి నాల్గవ తేదీన తాష్కెంట్‌లో సమావేశ మవుతారని ఇక్కడ విశ్వసనీయంగా తెలియ వచ్చింది.

ఈ సమావేశం వారం రోజుల పాటు జరుగ నుదనుకుంటున్నారు.

భారత ప్రతినిధి వర్గంలో ఎవరెవరు ఉండేది ఇంకా ఖచ్చితంగా తెలియలేదు. అయితే విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా ప్రధాని వెంట ఉంటారని తెలిసింది.

తాష్కెంట్ చర్చలలో పరిష్కార మార్గాలను రష్యా సూచించడం

జనవరి 4 నుంచి పారం రోజులు శాస్త్రి-అయూబ్ చర్చలు సాగే సూచన

మాస్కో, డిసెంబరు 7 :

భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు జనవరి నాల్గవ తేదీన తాష్కెంట్‌లో సమావేశమైనప్పుడు రెండు దేశాల సమస్యల పరిష్కారాన్ని గురించి వారిరువురే చర్చలు జరుపుకొనాలని రష్యన్ నాయకులు అభిప్రాయపడుతున్నట్లు ఇక్కడి తెలియవచ్చింది ఈ చర్చలలో రష్యా ఎలాంటి పరిష్కార మార్గాన్ని సూచించబోదని తెలిసింది.

ఉభయ పక్షాలు కోరిన పక్షంలో రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ కూడా తాష్కెంట్ సమావేశంలో పాల్గొనవచ్చునని, లేదా భారత్, పాకిస్తాన్‌ల నాయకులతో వేర్వేరు చర్చలు జరపనవచ్చునని విశ్వసిస్తున్నారు.

శాస్త్రి, అయూబ్‌ల చర్చలు మొత్తం వారం రోజులపాటు జరుగ గలవని, అందులో రష్యా ప్రధాని కోసిగిన్ తాష్కెంట్‌లోనే ఉండగలరని తెలియ వచ్చింది.

మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నేడు సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికోను కలుసుకొని తాష్కెంట్ సమావేశం తేదీని ప్రకటించే విషయమై మంతనాలు జరిపారు.

ఈ సంధర్భాలను వేలెత్తి చూపకోలేదు. సమావేశం తేదీని గురించి మాస్కో, న్యూఢిల్లీ, రావల్పిండి మధ్య నేడో రేపో అధికార ప్రకటన జరుగుతుంది.

ఆసియాలోని రెండు కమ్యూనిస్టేతర దేశాల మధ్య రష్యా మొదటిసారిగా సమావేశం నిర్వహించడం వల్ల తాష్కెంట్ సమావేశానికి ప్రాముఖ్యాన్ని యిస్తున్నారు.

భారత రాయబారి శ్రీ కౌల్, తాష్కెంట్ సమావేశం గురించి భారత ప్రభుత్వంలో మంతనాలు జరిపేందుకు నిమిత్తం రేపు ఢిల్లీ బయల్దేరి వెడుతున్నారు. ఒకవారం రోజుల తర్వాత తిరిగివస్తారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 : భారతప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు జనవరి నాల్గవ తేదీన తాష్కెంట్‌లో సమావేశ మవుతారని ఇక్కడ విశ్వసనీయంగా తెలియ వచ్చింది.

ఈ సమావేశం వారం రోజుల పాటు జరుగ నుదనుకుంటున్నారు.

భారత ప్రతినిధి వర్గంలో ఎవరెవరు ఉండేది ఇంకా ఖచ్చితంగా తెలియలేదు. అయితే విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా ప్రధాని వెంట ఉంటారని తెలిసింది.

"కాశ్మీర్ సమస్యను చర్చించిన" - శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 : పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు, మరికొన్ని రోజుల్లో తాష్కెంట్‌లో జరిగే చర్చలలో కాశ్మీర్ సమస్యను గురించి ఏ మాత్రం ప్రస్తావన జరుగబోదని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ప్రకటించారు.

రాజౌరీ గార్డెన్స్‌లో జరిగిన పెద్ద బహిరంగ సభలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ, కాశ్మీర్‌ను గురించి ఏ మాత్రం ప్రస్తావన జరగకపోవడం తాను రష్యా ఆహ్వానాన్ని అంగీకరించడానికి ముందుగానే స్పష్టం చేశానని చెప్పారు.

కాశ్మీర్‌పై సంప్రదింపులు జరపవలసినదే భారతదేశానికి అయిపోయిన్నారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ కాశ్మీరుకు మిగిలిన ఏ యితర సమస్యను గురించి చర్చించ దలచుకొన్నా, ఎప్పుడైనా సంధ సిద్ధమవడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

ఈ సభలో జాతీయ రక్షణ నిధికిగాను ప్రధానికి 122000 రూపాయలను సమర్పించారు.

విశ్వవిద్యాలయాల బిల్లుల వివాదం

గవర్నరుకు శ్రీ తెన్నేటి లేఖ : ఆమోదముద్ర వేయరాదని అభ్యర్థన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 7 : మూడు విశ్వవిద్యాలయాల చట్టాలను సవరించే బిల్లులకు తమ సమ్మతి సత్వర నిలుపుదలచేయవని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతాణుపిళ్ళగారు నేషనల్ డెమోక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక లేఖద్వారా విజ్ఞప్తి చేశారు.

ఈ సవరణబిల్లులవల్ల విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని, ప్రభుత్వానికే వీటిని నిర్వహించే అధికారం లభించే యిందువల్ల పట్టగల పట్టుతుందని, స్వేచ్ఛాయుత విశ్వవిద్యాలయ అభివృద్ధికి దెబ్బ తగులుతుందని శ్రీ తెన్నేటి ఆ లేఖలో వ్రాశారు. ఇదే కారణంగా విశ్వవిద్యాలయాలు, తదనుబంధ్యులలోని ప్రతిపక్షమంతా, ప్రజలు కూడా దీన్ని వ్యతిరేకించాలని ఆయన తెలిపారు.

సిండికేట్, సెనెట్‌లలోని తదనుబంధ్యులు ఎక్స్ అఫిషియోలుగా ప్రవేశించడం యూనివర్సిటీ పాలనలోకి రాజకీయాలు జొరబడినట్లే కాగలదని ఆయన పేర్కొన్నారు.

క్రొత్త ఆరుపై తాను చేసిన వాటిని, యీ బిల్లులయ్యే పక్షాన ప్రవేశపెట్టిన న్యాయ శాఖమంత్రి ఏలా సమర్థిస్తారో యీ లేఖలో ఆయన విమర్శించారు.

కేంద్ర అధీనంలో వున్న విషయంలో రాష్ట్రప్రభుత్వం చట్టం చేయడానికే అది మార్గం కాగలదని శ్రీ తెన్నేటి వాదించినట్లు యీ లేఖలో వివరించారు.

శ్రీ తెన్నేటి తమ లేఖలో అంతర్ విశ్వవిద్యాలయాల బోర్డు స్థానయీ సంఘం వారు ఈ చర్యను ఖండించారని కూడా పేర్కొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం విశ్వవిద్యాలయాల విద్య అనేది కేంద్ర ప్రభుత్వాధికారాల క్రిందకు వస్తుందని, లంచుపట్ల విశ్వవిద్యాలయాల విద్యావిషయంలో రాష్ట్రచట్టం కంటే కేంద్ర చట్టానిదే పైచేయి కాగలదని కూడా శ్రీ విశ్వనాథం తన లేఖలో వివరిస్తూ ఇందుకు సంబంధించిన సుప్రీం కోర్టు తీర్పులోని భాగాలను ఉదాహరించినట్లు తెలుస్తున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం సవరణ బిల్లు విషయంలో ఉస్మానియా అధ్యాపకులు కూడా శ్రీ విశ్వనాథం ఈ లేఖలో వివరించారు. ప్రాంతీయ సంఘర్షణ నివారణ ప్రకారం ఈ బిల్లు మొదటగా తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలనకు వెళ్ళి, ఆ తర్వాతనే శాసనసభ ముందుకు రావలసి ఉందని, ఈ విషయాన్ని తాను శాసన సభలో తెలియజేసి ఉన్నానని కూడా ఆయన రాశారట.

ఈ కారణాలను పురస్కరించుకొని గవర్నర్ ఈ బిల్లులకు అమోదముద్ర వేయరాదని, లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని ఆయన కోరినట్లుగా కూడా తెలుస్తోంది.

రష్యా రక్షణ వ్యయం పదిశాతం పెంపు

మాస్కో, డిసెంబర్ 7 : వచ్చే ఏడాది లో రక్షణ వ్యయాన్ని నూటికి అయిదు వంతులు హెచ్చించినట్లు సోవియట్ యూనియన్ నేడు ప్రకటించింది.

అయితే ఆర్థికాభివృద్ధి సాధన లక్ష్యాలలో మాత్రం సోవియట్ ప్రభుత్వం కోతను విధించింది. ప్రణాళిక వాస్తవికమైనదిగా ఉండాలన్న క్రెమ్లిన్ కొత్త నిర్ణయాన్ని పురస్కరించుకొని ఈ కోత సంభవించింది.

1966 సంవత్సరానికి సంబంధించిన రష్యా ఆర్థిక ప్రణాళిక ప్రకారం, పారిశ్రామికోత్పత్తి గత ఏడాదితో పోల్చి చూస్తే 6.7 శాతం పెరగవలసి ఉంది.

క్రెమ్లిన్ నిర్ణయాలు తమ లక్ష్యాలను అగ్గించాలని సోవియట్ పార్లమెంటుకు నేడు తెలుపబడింది.

భారీ పారిశ్రామికోత్పత్తి లక్ష్యం 8.2 శాతం నుంచి 6.9 శాతానికి అగ్గించారు. వినిమయ వస్తూత్పత్తి లక్ష్యాన్ని 7.7 శాతం నుంచి 6 శాతానికి అగ్గించారు.

లక్షణ వ్యయానికి సంబంధించినంత వరకు గత రెండు సంవత్సరాలలోను కోత విధించడం జరిగింది. అయితే ఈ ఏడాది మాత్రం పెంచారు.

ఆర్థిక మంత్రి శ్రీ వాసిలి గార్బుజోవ్ నేడు పార్లమెంటులో మాట్లాడుతూ, 1966లో సాయుధ దళాల కోసం 1340000 లక్షల రూబుల్స్ (5,317460000 పౌండులు) ఖర్చు పెట్టాలనుకొన్నారనుకొన్నారు.

యూనివర్సిటీల చట్టం సవరణ :

బాగ్లా, బ్రహ్మానందరెడ్డి చర్చలు జరపాలని ప్రధానమంత్రి సూచన

—రాజ్యసభలో సావధాన తీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7 :

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విశ్వవిద్యాలయాల చట్టంసవరణవల్ల ఆవిర్భవించే సమస్యలకు పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు కేంద్రవిద్యామంత్రి శ్రీ చాగ్లా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యింకా సంప్రదింపులు జరపాలని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు సూచించారు. ఈ విషయం ఇప్పటికే క్లిష్టమైందని ఆయన అన్నారు.

ఈ విషయంపై రాజ్యసభలో శ్రీయుతులు సి. కె. కుమారన్, దేవకీ నందన్ నారాయణ్ ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై చర్చ జరుగుతున్న సమయంలో ఈ విషయంలో ప్రధానమంత్రి జోక్యంచేసి కోవాలని శ్రీ లాల్‌బహదూర్ ప్రసాద్ సిన్హా కోరారు.

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సవరణ విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలగజేస్తుందని అంతర్ విశ్వవిద్యాలయాల బోర్డు అధిప్రాయ పడిందని విద్యామంత్రి శ్రీ చాగ్లా చెప్పారు.

సవరణలోని ఈ క్రింది రెండు విషయాలను గురించి ఆంధ్రప్రభుత్వ విద్యాలయాల బోర్డు స్థానయీ సంఘం ఆందోళనను వెలిబుచ్చింది.

(1) విశ్వవిద్యాలయాలకు ఆదేశాలు యిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొందడం,

(2) వైస్ ఛాన్సలర్‌ను తొలగించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసికొనడం.

విశ్వవిద్యాలయ చట్టంలో ఈ మార్పులు తెస్తూ చేసే సవరణను ఆమోదించడంతో ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయ స్వయంప్రతిపత్తి మాడిపోతుందనీ, వాటి స్వాతంత్ర్య ప్రతిపత్తికి భంగం కలుగుతుందనీ, దీని ఫలితంగా అంతర్విశ్వ విద్యాలయ బోర్డులో వాటి సభ్యత్వానికి చిక్కు తెచ్చిపెడుతుందనీ స్థానయీ సంఘం

(మిగతా 3 వ పేజీలో)

గోవా పి. సి. సి. అధ్యక్షుని జాడ తెలియని స్థితి

బొంబాయి పోలీసులకు ఫిర్యాదు

బొంబాయి, డిసెంబర్ 7 : గోవా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్‌జాడ గతనెల 29 వ తేదీనుంచి తెలియడంలేదని వచ్చిన ఫిర్యాదుపై, తాము దర్యాప్తు జరుపుతున్నట్లు నేడిక్కడ పోలీసులు చెప్పారు.

శ్రీ కాకోడ్కర్ ఇక్కడ శాంతాక్రజ్‌లోని ఒక బోర్డింగ్‌హౌస్‌లో కొన్నిరోజులనుంచి వుంటున్నారు. ఆయన గత సోమవారం సామాను ఏమీ తీసుకువెళ్లకుండా అక్కడనుంచి వెళ్లారని పోలీసులు చెప్పారు. ఆయన గోవాలోగాని, మరెక్కడైనాగాని వున్నట్లు సమాచారం ఏమీ లేదని పోలీసులు వివరించారు.

శ్రీ కాకోడ్కర్ శాంతాక్రజ్ బోర్డింగ్ హౌస్ నివాసంలో వుండడానికి ముందుగా ఢిల్లీ వెళ్లివచ్చారు. ఆయన ఆరోగ్యం కొద్ది రోజులుగా బాగాలేదని పోలీసులు చెప్పారు.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, డిసెంబర్ 7

ప్రారంభం ధర	26.50
ముగింపు ధర	

నేషనల్ ట్రాన్సిస్టర్

రూ. 68 లకు మాత్రమే.

బ్యాటరీ ఖర్చు జీరో లయ్యేదనుక. పెద్దరేడియోవలె ధ్వనించును. శక్తివంతమైన రిసెప్షన్. మీరు నడుస్తూ వింటే తమ వినేందుకు వీలుగా పాకెట్ సైజులో సంపబడును. 2 సౌండ్ పవర్. 2 బ్యాటరీ సెల్లుతో పనిచేయును. విమానక్రూరిస్థలంలో నిషేధమును. పి. పి. బార్గీజు రు. 4 అదనం. మీఆర్డరు వెంటనే పంపండి.

VERMA & CO ,(A P.) Post Box No 1222, Delhi-6

ఆంధ్రపత్రిక

స్వర్ణోత్సవ సంచిక

గ్రంథాలయ ప్రతి

మీ గ్రంథాలయములందు తప్పక ఉండవలసిది

కొద్ది కాపీలుమాత్రమే గలవు వెంటనే ఈ క్రింది చిరునామాకు వ్రాసి కాపీ తెప్పించుకోండి :

కాపీ వెల రు. 7-50 | పోస్టేజి రు 2.00

7, తంబుచెట్టి వీధి, మద్రాస్—1. } మేనేజరు, ఆంధ్రపత్రిక

శెబాష్, వర్తకులారా !

మీరు మా సిగరెట్లను నిల్వ చేసి అమ్ముతారు, వాటి ప్రచారానికి దోహదం చేస్తారు. కొనుగోలుదారు, ఉత్పత్తిదారునికి మధ్య మీరు వారధి వంటివారు. మనదేశంలో సిగరెట్ మార్కెట్టులో విదేశ గుత్తవ్యాపారులు కోట కట్టుకొని కూచొనడం మూలంగా, స్వదేశీ సిగరెట్ పరిశ్రమతో సహకరించడంలో మీరు కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే యీ కష్టాలు మిమ్ము నిరుత్సాహపరచకపోగా మిమ్ము మరింత ఉత్సాహవంతులను చేస్తాయి. స్వదేశీ మనస్తత్వముగల వ్యాపారులుగా ఎన్ని ఆటంకాలూ, ఆకర్షణలూ వున్నా, స్వదేశీ పరిశ్రమకు అండగా నిలుస్తారు. మీ చిత్త స్థైర్యము, అభిమానము, మీ కృషి, మీ విజయాలు — యివన్నీ ఈ స్వదేశీ పరిశ్రమకు పునాదులవంటివి. ఈ పరిశ్రమను ఫలించి, ఉజ్జ్వల భావి దిశగా పురోగమించడానికి మీ సహకారమే దాటవేస్తుంది.

స్వదేశీ సిగరెట్లనే అమ్మండి !
విదేశ మారకం పొదుపు చేయండి !



గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రయివేట్ లి., బొంబాయి-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-62 TEL. Greens' Advtg.

గంధుల పంచాంగం

శ్రీ విశ్వావసునామసం. మార్గశిర శుక్లపూర్ణిమ 1965 సం. డిశంబరు 8 బుధవారం బుధోదయ పూర్ణిమ : రా. 11—19 ; రోహిణి రా. 12—18 ; వర్జ్యం : సా. 4—24 మొదలు. 5—59 వరకు; తె. 5—40 మొదలు

1965 సం. డిశంబరు 9 గురువారం గురుదయ పిత్రమ : రా. 9—53; వ్యుగిశర : రా. 8—50; శే. వర్జ్యం : ఉ. 7—16 వరకు. తిథిని వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నపకార మప్రియము తన మనంబునకగు దా
కొటలకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర శుక్లపూర్ణిమ బుధవారం

ఔషనివారణకు ప్రభుత్వంసన్నాహం

—:o:—

అనావృష్టి వల్ల రాష్ట్రం రెండు విధాల నష్టాన్ని అనుభవించవలసి వస్తున్నది. ఒకటి అనావృష్టివల్ల పంటలు పండక రైతులకు నష్టం, రెండో వ్యవసాయ కూలీల జీవనోపాధికి దెబ్బ సంభవిస్తున్నది. రెండు ఈ పంటలు పాడైపోయిందువల్ల ప్రభుత్వం ఆ ప్రాంతాలలో భూమి శిస్తు రెమిషన్‌ను ఇవ్వడమే కాక కరువు పనుల నిమిత్తం వస్తోత్పాదక సమర్థంకాని విధంగా డబ్బును ఖర్చు పెట్టవలసి వస్తున్నది. తక్కిన ఎన్ని కారణాలు సంగతి ఎట్లావున్నా, ఈ రెండు ముఖ్య కారణాలను పురస్కరించుకొని ఈ అనావృష్టి వల్ల రాష్ట్రంలో తరచు ఏర్పడుతూ వున్న పరిస్థితిని ఇతర మార్గాల ద్వారా ప్రభుత్వం తట్టుకోడానికి వీలైన పనులను జరుపవలసి వుంటుంది.

వర్షం పడటం, పడకపోవడం అన్నవి మానవుని అధీనంలో ఉన్న విషయంకాదు గనుక, ఇప్పుడు ఈపరిస్థితిని తట్టుకోడానికి ఇతరమైన మార్గాలు అవసరం అవుతున్నాయి. వర్షపాతం చాలా తక్కువగా వున్న ప్రాంతాలు వున్నాయి. అంటే అక్కడ ఏ పద్ధతిలో అభివృద్ధిని సాధిస్తే ఆ ప్రాంతాల ప్రజలకు జీవనోపాధికి, తగు ఆధారాలు కలిగేటట్లు ప్రభుత్వం ఆలోచించాలి. ఇక వర్షపాతం అంటూవుండి అందులో వర్షాలు సరికి దుర్భిక్షస్థితి ఏర్పడే ప్రాంతాలు వున్నాయంటే, ఆ ప్రాంతాలను గురించి జరుపవలసిన పనులు మరో విధంగా వుంటాయి. అసలుయీ అనావృష్టి ప్రాంతాలలో ఆదినుంచి కూడా చెర్వులు క్రింద నే వ్యవసాయం సాగుతూ వస్తున్నది. ఆ చెర్వులు సరిగా వుంటే, వర్షం బాగా పడిన కాలంలోలని నిండి వ్యవసాయ పనులకు ఉపయోగపడుతాయి అనావృష్టివల్ల ఏర్పడే బాధను కొంతకాలం వైతాంగం తట్టుకోగలుగుతుంది ఇందుకు ప్రభుత్వం ఒక్కటే కారణం అని లేదు స్థానిక నాయకత్వంలో కూడా లోపంవుంది

అనావృష్టి అన్నది మన రాష్ట్రంలో ఒక విధమైన కాలవ్యత్యాసంతో సంభవిస్తున్నది. రాయలసీమలో అయితే ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి, తెలంగాణాలో అయితే ప్రతి 5-6 సంవత్సరాలకు ఒకసారి సంభవిస్తున్నది. రాష్ట్రములో ప్రతియేడు ఏదో ఒక ప్రాంతంలో అనావృష్టి తప్పడంలేదు. వర్షాలు ఏడిసినప్పుడు పంటలు పుష్కలంగా పండుతాయి. పంటలు పండి నప్పుడు వైతాంగం తరచు వచ్చే అనావృష్టిని విస్మరించి వ్యవహరిస్తున్నది. అనావృష్టి ఏర్పడినప్పుడు మాత్రం రెమిషన్లు, మాఫీలు అంటూ ఆందోళన చేయడం, తీర్థానాలు చేయడం జరుగుతున్నది ఇది పద్ధతికాదు. ఇటువంటి పరిస్థితి ప్రభుత్వం ఒక్కటే తానై పరిష్కరించలేదు. స్థానికులలో శ్రద్ధ, కృషి మొదలైనవి కూడా అవసరం. కాని స్థానిక నాయకులు, వారి మనస్సులు కూడా వృష్టి, అనావృష్టి, క్రమంలోనే పని చేస్తున్నందువల్ల శాశ్వతమైన పనులు జరపడంలేదు. అన్ని పనులు ప్రభుత్వమేమానుకొంటుంది లే అన్న మనస్తత్వం ఇప్పుడు స్థానిక నాయకత్వంలో ఏర్పడి వారిలో ఉత్సాహ శక్తి లోపిస్తున్నందువల్ల కూడా ఈ పరిస్థితి శాశ్వతంగా పరిష్కారం కావడం సాధ్యమవడంలేదు. స్థానిక నాయకత్వంలో, ఇంకా ఇతర వర్గాల ప్రజలలో ఆ ఉత్సాహమువుంటే ఇప్పటి కెప్పుడో అనావృష్టి ప్రాంతాలు బాగుపడిఉండేవి పైగా ఇక్కడి స్థానిక రాజకీయాలు పనిచేస్తూ ఉండివచ్చు రాష్ట్రంలో అనావృష్టివల్ల ఏర్పడుతున్న విపత్తి పరిస్థితి ఉపశమించాలి అంటే ఆ ప్రాంతాలలోని అన్ని వర్గాల ప్రజలు తమ బాధ్యతలను కూడా గ్రహించాలి. సామాన్యజనంలో కొనుగోలుశక్తి తగ్గడంవల్ల ఈ అనావృష్టి పరిస్థితి ఉగ్ర రూపాన్ని భరిస్తున్నది. కనుక ఆ సామాన్యజనానికిపరిస్థితిలోనూ నిర్వ్యాపారత్వంఅంటూపర్యవసాన విధంగాఆప్రాంతాలనుఅభివృద్ధి పొందించడం ఎట్లాగో ప్రభుత్వం వారు కూడా ఆలోచించాలి అంటుకు ప్రభుత్వం ఇప్పుడు ఆలోచన చేస్తున్న పనితీరు ప్రయోగాత్మక పథకాలు ఉపయోగపడవచ్చు అయితే తీరిలో ఏదో పద్ధతిలో కాని అయా ప్రాంతాల అవసరాలు, పరిస్థితులు ఏమిటో విశదంగా అవగాహించు చేసుకొని అవస్థలలో ఈ పథకాలను ప్రభుత్వం రూపొందించిఅమలుజరపాలి ముఖ్యంగా గ్రామీణ జనానికి ఉపాధి కల్పనకు తగిన కార్యక్రమాలను ఈ పథకాలలో చేర్చాలి ఇక వర్షపాతం అంటూవుండి అందులో అనుశ్చేలింగా అమలు జరగాలి కార్యక్రమాలలో వ్యక్తిగత రాజకీయాలు. పార్టీ రాజకీయాలు కూడా లేకుండా చూచుకోవడం కూడా అవసరం.

రాష్ట్రప్రభుత్వం ఒక్కటే, ప్రజల సహాయం ఎంతగా లభించినా ఈ దుర్భిక్ష పరిస్థితిని తొలగజెట్టలేదు ఇందుకు కేంద్రం సహాయం అవసరం 1962 లో రాష్ట్ర ప్రభుత్వం 8 కోట్ల రూపాయల ఖర్చుతో ఔషనివారణకు గాను పెసిన పథకాన్ని కేంద్రం ఇంతవరకు మంజూరు చేయలేదు అభివృద్ధికోత్పత్తి కోరే కేంద్రం అభివృద్ధికం కాదు; అసలు ఉత్పత్తికే జెబ్బ వస్తున్న సందర్భాన్ని పరిష్కరించే నిమిత్తం వేసే పథకాన్ని సమర్థించి మూడు సంవత్సరాలైనా మంజూరుచేయలేదంటే అర్థం ఏమిటి? పైగా ఇది 8 కోట్ల రూపాయలతో కూడిన వ్యవహారమా? మైసూరు రాష్ట్రంలో అనావృష్టి ప్రాంతం మనరాష్ట్రంలోకన్నా సూక్ష్మంగా వుంటుంది. అయినా ఆ ప్రాంతం అభివృద్ధికి కేంద్ర సహాయం 20 కోట్ల రూపాయలు అవసరమని పిలిచి సూచించారు అటువంటి సందర్భంలో ఇందుకు ఆంధ్రప్రదేశ్‌కు ఇంకా ఎక్కువ సహాయం చేయవలసి ఉంటుంది. అబ్బుచేసినప్పుడే అనావృష్టి పరిస్థితిపల్ల రాష్ట్రంలో అధిక ప్రాంతంలో ఏర్పడివున్న వైపరీత్యాన్ని తొలగజెట్టడం సాధ్యం అవుతుంది

ఈ సందర్భంలో ఇంకో విషయాన్ని ఆలోచించడం ముఖ్యం దక్షిణ రాష్ట్రాలలో అనావృష్టి ప్రాంతాల అభివృద్ధికి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంగాక అన్ని రాష్ట్రాలు కలిసి సమిష్టి కృషి కొనసాగించడం మంచిదిగా తోస్తుంది. నీటివ్యయ్యక్షపనిష్టికృషివలను, ఉపాధి సమస్య సందర్భంలో మండలాల వలెను ఈఅనావృష్టి వ్యవహారంలో కూడా సమిష్టి కృషి యోగ్యతమం అవ్వడం నీటి పారుదల పౌకర్యాలలో కూడాఅన్ని రాష్ట్రాలు కలసివని చేసే పనులభిన్నంగా ఉంటుంది. ఏరాష్ట్రానికి ఆ రాష్ట్రం ఈ భారాన్ని వహించడానికి అన్ని రాష్ట్రాలు కలసి ఈ అనావృష్టివలం ఏర్పడిన పరిస్థితిని పరిష్కారం చేసుకొనేందుకు ప్రయత్నం చేయడం బాగుంటుంది ఇందుకు గాను అవసరమైన సంబంధాలను ఈ రాష్ట్రాలు సంయోజితం చేసుకొని ఇటువంటి విపరీత పరిస్థితులలో ఒకరికొకరు అనుకోంబూ దుంపటుకూడా ఉచితంగా ఉంటుంది.



హైదరాబాద్ సమీపంలోని రాజేంద్రనగర్ వ్యవసాయపరిశోధనాకేంద్రంలో నవంబరు 30 న కృషి, ఇష్కిపవర్‌టిల్లర్ల పనితనాన్ని పరిశీలిస్తున్న రాష్ట్రగవర్నర్ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి.

ఆర్థిక సమానత్వ సాధనకు శీఘ్ర చర్యలు

ప్రభుత్వం సత్వరమే గెలౌ 'లని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశంబరు 7 :

దేశంలో అణగారివున్న అభివృద్ధి పేద ప్రజానీకానికి ఆర్థిక న్యాయం చేకూర్చేందుకు ప్రభుత్వం, ప్రముఖులు శీఘ్ర చర్యలు తీసుకోనట్లయితే, కలవారి, లేనివారి మధ్య పోలికలు బాహాటంగా పెరిగిపోగలవని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ హెచ్చరించారు.

కలవారి లేనివారి మధ్య పోలికలుపెరగడం వల్ల సాంఘిక, బజార్లలోపంటి జాతీయ నాయకులు మన కలలు మమ్ముడగలదని శ్రీ మెహతా పేర్కొన్నారు.

అంబేద్కర్ స్మారక స్వర్ణోత్సవ ప్రసంగాలలో భాగంగా "మారుతున్నసమాజంలో స్వాతంత్ర్యం, న్యాయం" అనే అంశంపై శ్రీ మెహతా ప్రసంగిస్తూ స్వాతంత్ర్యంవల్ల భావప్రకటనకు రాజకీయ సమానత్వం ఏర్పడినట్లు, ఆర్థిక సమానత్వం ఏర్పడలేదని అన్నారు. ఆర్థిక సమానత్వం సాధించడానికి ప్రభుత్వ ఆస్తుల, ఇతరత్రా సంపదల పంపిణీ ఎలా జరగవలసి వుందో ఆలోచించవలసిన అవసరం వుందని అన్నారు. పేద వర్గాల ప్రగతికి అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సమాజ అభివృద్ధి పథకాలు, స్వాతంత్ర్యానంతర సంవత్సరాలలో కొత్త రూపం దాల్చిన సహకార సంఘాలు ప్రత్యేకంగా పనిచేయవలసి వుందని మెహతా సూచించారు.

స్వాతంత్ర్యావతరణానంతరం, దేశంలోని ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారు రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాలలో సాధించిన ప్రగతిని శ్రీ మెహతా వివరిస్తూ ఈ తరగతుల వారు ఆర్థిక న్యాయంకోసం ఆందోళన చేస్తున్నారని చెప్పారు. ప్రజానీకంలోని అసంతృప్తికి, ఆర్థిక బాధలే మూలకారణమని అయన పేర్కొన్నారు.

శ్రీ మెహతా ఇలా అన్నారు :

"అల్పాభివృద్ధితోపాటు కొత్త ఆర్థిక సాంఘిక తరగతులు ఆవిర్భవించాయి. స్థిర సంకల్పం, ఆత్మవిశ్వాసంతో అభివృద్ధి చెందిన ఈ తరగతులు ప్రముఖంగా ముందుకు సాగుతున్నాయి. ఈ తరగతి ప్రముఖులు పక్షపాతంగా అయిదుగో పెట్టడం అవసరం. వీరు కొద్దిమంది అయినా శక్తివంతమైన వ్యక్తులుగా వున్నారు. ప్రతిభ, ప్రపంచ జ్ఞానం, మూలధనం గల ఈ కొత్త తరగతి ప్రముఖులు మంచి ఆర్థిక, రాజకీయ దృక్పథం కలవారు. ఈ కొత్తతరగతిలోని ఉత్సాహం, ధైర్యం అవసరం ప్రసాదించిన సంస్కృతితో యోచించి, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కొరకైన సాధనకు ముందుకు రావలసివుంటే, భారత సమాజం సంక్షోభానికి దారితీస్తుంది" అని శ్రీ మెహతా హెచ్చరించారు.

మన సమాజంలోని బూజుపట్టిన అలవాట్లు, సాంఘిక ప్రవర్తన మూలంగా పేద వారు మరింత పేదరికానికి గురవుతున్నారని శ్రీ మెహతా అన్నారు. ఆర్థిక సమానత్వ సాధనకు చర్యలు తీసుకోనేందుకు ప్రజలు సిగ్గుపడరాదని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు.

అంతేకాకుండా స్వర్గీయ అంబేద్కర్‌కు శ్రీ మెహతా జోహార్లు అర్పించారు.

స్వర్గీయ అంబేద్కర్ పేరట ఢిల్లీలో నమోదైనవి స్మారకచిహ్నం ఏర్పాటుచేయనున్నట్లు ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ ఎస్. జి. బార్వే ప్రకటించారు.

సభలు - సమావేశాలు

పశ్చిమ గోదావరి జిల్లా పారిశ్రామికోపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 11, 12 తేదీలలో తణుకులో జరుగుతుంది.

పవిత్ర 'గంగా' స్రవంతి గాథ

మాస్కో రేడియో ప్రత్యేక ప్రసారం

మాస్కో, డిసెంబరు 6—'గంగా' భవాని చరిత్రను చెబుతూ ఒక ప్రత్యేక ప్రసారాన్ని హరిద్వార్ ప్రత్యేకత్వాన్ని ముఖ్యాంశాలను చేస్తూ మాస్కో రేడియో గురువారం ప్రసారం చేసింది. 'హరిద్వార్' భారతీయుల స్వర్గద్వారాలు తెరచే పవిత్ర యాత్రగా పుణ్య పొందులున్నదని ఆ ప్రసారం ఉద్ఘాటించింది.

ఈ కార్యక్రమం ప్రసారానికి నేపథ్యంలో భారతీయ వాయువ్య సమ్మేళనాన్ని కూర్చి మరింత ప్రత్యేకతను చేకూర్చారు. హరిద్వార్‌లో లభ్య సాయంతో ఒక విద్యుత్ కేంద్రాన్ని స్థాపించడం జరుగుతున్నది.

—:o:—

అమెరికన్ ఉద్యోగి అక్రమ ప్రవర్తన

పశ్చిమబెంగాల్ మండలిలో కమ్యూనిస్టు సభ్యుని ఆరోపణ

కలకత్తా, డిసెంబరు 6—అమెరికా సమాచార కేంద్రం ఉద్యోగి ఒకరు, కొందరుమంది కాలేజి విద్యార్థుల పట్ల, అక్రమంగా ప్రవర్తించారని నేడు పశ్చిమ బెంగాల్ శాసన మండలిలో ఒక సాధారణ తీర్మానం ప్రవేశపెడుతూ, కమ్యూనిస్టు సభ్యుడు, శ్రీమత్యాబాస్ ఆరోపించాడు. ఈ అధికారి, విద్యార్థులను ఒక విందుకు అహ్వానించాలని, ఆ సందర్భంలో జరిగిన చర్యలలో, విద్యార్థులు అమెరికా పరువు తాన్ని విధానాన్ని విమర్శించారని, వెంటనే ఆ ఉద్యోగి, విద్యార్థులను "భారతీయ ఉపకాలు" అని దూషించాడని జైటుకు వెళ్లి పిమ్మన్నారని శ్రీ బాసీ వివరించారు. ప్రభుత్వం తరఫున, హోం శాఖ (రాజకీయం విభాగం) సహాయ మంత్రి, శ్రీ అర్జేందు శేఖర్ నస్కార్, జవాబిస్తూ, తీర్మానంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని అంశాలు యిమిడి ఉన్నందున, అయినా, విషయం తెలిసికొన్న పిదపనే, పథరో దీనిపై ఒక ప్రకటన చేయగలనని, తెలియచేశారు.

—:o:—

దాసకీర్తన కళాశాలకు రాష్ట్రపతిచే శంకుస్థాపన

బెంగుళూరు, డిసెంబరు 6—ప్రజలను సమీప్య పరచుటకు, పాటలు, కీర్తనలు మొదలగునవి ఉత్తమ సాధనాలు, ఎందుకంటే, వాటిలోనే ఈ జీవిక జగతే పరమాత్మతత్వం ఒకటే వున్నదని విదితం అవగలదు, అని నేటి సాయంకాలం, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, "దాసకీర్తన", కళాశాలకు శంకుస్థాపన జరిపిన సందర్భంలో ఉపన్యసించారు. ఆ తరువాత మైసూరులోని కేంద్ర పరకాల సంటం స్థానిక శాఖ వద్ద, కళ్యాణ మంటపానికి, రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర గవర్నరు శ్రీ వి. వి. గిరితో గూడా రాష్ట్రపతి రాత్రి రైలులో మైసూరుకు బయలుదేరి వెళ్లారు.

భారత్‌కు బ్రిటన్ సప్లయిల నిలిపివేత : ఫ్రీమన్ వివరణ

కలకత్తా, డిసెంబరు 6—ఇటీలం బ్రిటన్ ప్రవేశపెట్టిన ఎగుమతి లైసన్స్ నియమాలు ప్రతి బంధకం అవడంచేతనే, భారత్‌కు రావల్సిన సైనిక పరికరాలు నిలిచిపోయాయని బ్రిటిష్ హై కమిషనర్ పత్రికా విలేకర్ల సమావేశంలో చెప్పారు.

యుద్ధ పరికరాలకు చెందిన అన్ని రకాల ఎగుమతులకు బ్రిటన్‌నుంచి ఇప్పుడు ఎగుమతి లైసన్సుల అవసరమున్నది అని అయిన వివరించబోగా, లోడ్షిప్‌యార్డు జైలవాహక నౌకను ఈ నియమాలను త్రోసిరాజని ఎత్తి పంపాలని ప్రశ్నించగా, "తైలానికి ఈ నియమాలు వర్తింపవు. అయితే పరికరాలకే ఇవి వర్తిస్తాయి" అని శ్రీ ఫ్రీమన్ జవాబు చెప్పారు.

భారత్ ఈ పరికరాల నిమిత్తం చేసుకున్న అర్థిపత్రం చాలా పాతది అన్న విలేకరి శ్రీ ఫ్రీమన్ వ్యక్తపరిచగా "ప్రస్తుత పరిస్థితి ప్రత్యేకమైనది అని యోగ్యతను బట్టి ఆలస్యం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల ఈ పరికరాలు నిలిపివేయడం వల్ల ఆర్థికంగా మేలుకలిగిన వారు రాజకీయ, ఆర్థిక, సాంఘిక రంగాలలో సాధించిన ప్రగతిని శ్రీ మెహతా వివరిస్తూ ఈ తరగతుల వారు ఆర్థిక న్యాయంకోసం ఆందోళన చేస్తున్నారని చెప్పారు. ప్రజానీకంలోని అసంతృప్తికి, ఆర్థిక బాధలే మూలకారణమని అయిన పేర్కొన్నారు.

శ్రీ మెహతా ఇలా అన్నారు :

"అల్పాభివృద్ధితోపాటు కొత్త ఆర్థిక సాంఘిక తరగతులు ఆవిర్భవించాయి. స్థిర సంకల్పం, ఆత్మవిశ్వాసంతో అభివృద్ధి చెందిన ఈ తరగతుల ప్రముఖులు ముందుకు సాగుతున్నారు. ఈ తరగతి ప్రముఖులను పక్షపాతంగా అయిదుగో పెట్టడం అవసరం. వీరు కొద్దిమంది అయినా శక్తివంతమైన వ్యక్తులుగా వున్నారు. ప్రతిభ, ప్రపంచ జ్ఞానం, మూలధనం గల ఈ కొత్త తరగతి ప్రముఖులు మంచి ఆర్థిక, రాజకీయ దృక్పథం కలవారు. ఈ కొత్తతరగతిలోని ఉత్సాహం, ధైర్యం అవసరం ప్రసాదించిన సంస్కృతితో యోచించి, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కొరకైన సాధనకు ముందుకు రావలసివుంటే, భారత సమాజం సంక్షోభానికి దారితీస్తుంది" అని శ్రీ మెహతా హెచ్చరించారు.

మన సమాజంలోని బూజుపట్టిన అలవాట్లు, సాంఘిక ప్రవర్తన మూలంగా పేద వారు మరింత పేదరికానికి గురవుతున్నారని శ్రీ మెహతా అన్నారు. ఆర్థిక సమానత్వ సాధనకు చర్యలు తీసుకోనేందుకు ప్రజలు సిగ్గుపడరాదని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు.

అంతేకాకుండా స్వర్గీయ అంబేద్కర్‌కు శ్రీ మెహతా జోహార్లు అర్పించారు.

స్వర్గీయ అంబేద్కర్ పేరట ఢిల్లీలో నమోదైనవి స్మారకచిహ్నం ఏర్పాటుచేయనున్నట్లు ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రణాళిక సంఘం సభ్యుడు శ్రీ ఎస్. జి. బార్వే ప్రకటించారు.

సభలు - సమావేశాలు

పశ్చిమ గోదావరి జిల్లా పారిశ్రామికోపాధ్యాయ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం ఈ నెల 11, 12 తేదీలలో తణుకులో జరుగుతుంది.

రాష్ట్రవార్తలు

రక్షణ నిధికి రూ. 85 వేలు విరాళం

తూర్పుగోదావరి జిల్లా బస్సు యజమానులచే సమర్పణ

కాకినాడ, డిసెంబరు 7—తూర్పు గోదావరి జిల్లా బస్సు యజమానులు జాతీయ రక్షణ నిధికి 85 వేల రూపాయలు సమర్పించారు. అలాగే గాక బంగారం బాండ్లలో 1000 గ్రాముల బంగారం మొత్తంగా పెట్టారు. ఈ బంగారాన్ని ఈ నెల 12 వ తేదీన రాజమండ్రిలో ప్రధాన మంత్రికి సమర్పిస్తారు. (స్వ.వి.)

శ్రీ విజ్జీ మరణం : గాంధీనగర్ క్రికెట్ క్లబ్ సంతాపం

విజయవాడ, డిసెంబరు 7—వర్మయూనిక్ శ్రీ విజయానంద (విజియన్) మరణానికి ఇక్కడ గాంధీ నగరం క్రికెట్ క్లబ్బు విచారాన్ని ప్రకటిస్తూ తీర్మానించింది. కార్యదర్శి శ్రీ ఏ. గోవిందరాజులు, అధ్యక్షులు శ్రీ పి. హనుమాన్ రావు ప్రసంగిస్తూ శ్రీ విజ్జీ క్రీడా రంగానికి చేసిన సేవలను వివరించి వారికి జోహార్లు అర్పించారు.

కాకినాడలో వైజ్ఞానిక ప్రదర్శన

అమెరికన్ సమాచార కేంద్రంచే ఏర్పాటు

కాకినాడ, డిసెంబర్ 7 : అమెరికన్ సమాచార కేంద్రం (సుద్రాసు) వారి ఆధ్వర్యాన నిన్న ఇక్కడ హ్యాబాలందిరంలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రదర్శనను ముందు ఏర్పాటు విశేషాలను చూపించారు. ప్రదర్శన సుబోధకంగాను, ఆకర్షణీయంగాను వుంది.

సముద్రపరిశోధన, విద్యుచ్ఛక్తి యంత్రాలు, ఎంటార్కిటిక్ పరిశోధన పటాలు చిత్రించబడినవి. అంతరిక్ష వర్ణచిత్రాలు ఆకర్షణగా వున్నాయి. పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన వేలాది విద్యార్థులను ఈ ప్రదర్శన ఆకర్షిస్తున్నది. ఈనెల 11 వ తేదీవరకు ఈ ప్రదర్శన ఉంటుంది. (స్వ. వి.)

మార్కాపురంలో రక్షణ సంఘం సమావేశం

మార్కాపురం, డిసెంబరు 7—మునిసిపల్ కమిటీ సభ్యుల సమావేశము ప్రధానంగా ఇటీలం స్వాతంత్ర దినోత్సవ డిఫెన్సు అఫీసరు కార్యాలయంలో జరిగింది. సభలో రిపబ్లిక్ దినం జులై ఆఫీసరు శ్రీ కె. వేంకటరావు రక్షణ కమిటీ సభ్యుల విధులను, అవసర ధాన్యాలు వగైరా తీసుకుంటదారులు భరులను అమలుపరుచుటకు పంపుటకు కృషి చేయవలసినదిగా, సంఘ విద్రోహ చర్యలను అరికట్టవలసిని చెప్పారు.

రక్షణ నిధికి విరాళములు ప్రోగు చేయుటకు సుమారు 100 మంది యువకులు ముందుకువచ్చి రక్తదానము చేయుటకు వారి సంసిద్ధతను తెలిపారని ఈగు ఏర్పాట్లు రక్తమును సేకరించుటకు చేయవలసినదిగా డివిజనల్ కలెక్టర్‌గారిని కోరారు. (స్వ.వి.)

రక్షణనిధికి మునిసిపల్ సిబ్బంది సంఘం విరాళం

బంటరు, డిసెంబరు 7—ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ సిబ్బందిచేటు నర్సీపు ఆఫీసియేషను తరపున అధ్యక్షులు శ్రీ ముదల సత్యనారాయణ మూర్తి (బందరు మునిసిపల్ సూపరిటెండెంటు) రు. 116 లు స్టేటు బ్యాంకు రక్షణ నిధికి చెల్లించారు.

షార్క్ మెమోరియల్ హయ్యర్ సెకండరీ పాఠశాల (బాలికల) రు 600 లు కలెక్టరు సతీమణి శ్రీమతి జయకర్ సి.జాన్‌సనుకు అంద చేశారు.

ఫిలిఫిన్సు ఆఫీసియేషన్ రు 200 లు యిచ్చారు. (స్వ. వి.)

చీరలవద రైలులో చోరీ : నిందితునికి జైలుశిక్ష

ఒంగోలు, డిసెంబరు 7—మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్‌లో, గత ఆగస్టు 24 వ తేదీన చీరాలవద్ద 3379 రూపాయలు అపహరించిన నేరానికి, జి. పాపడు అనే వ్యక్తికి 14 నెలలు కఠిన కారాగార శిక్ష విధిస్తూ రైల్వే గౌరవ మేజిస్ట్రేటు శ్రీధరరావువయ్యనాయుడుఒంగోలు మకాంలో తీర్పు చెప్పారు.

ఒంగోలు రైల్వే పోలీసు సబ్—ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. శామ్‌సన్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. డి. సుబ్బారావు పర్యవేక్షణ కింద ఈ కేసు దర్యాప్తు చేసి, 1050 రూపాయలు స్వాధీన పరచుకున్నారు. (స్వ. వి.)

రక్షణనిధికి తాడేపల్లిగూడెం విద్యార్థుల విరాళం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 7—స్థానిక పరిషత్తు హయ్యర్‌సెకండరీ స్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులుకలసి రక్షణ నిధికి ఇచ్చిన 2116 రూపాయలను, బల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వి. కె. డి.వి. సత్యనారాయణరాజుకు ఈ నెల 2వ తేదీన ప్రధానోపాధ్యాయుడు అందజేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ వై. గోపీకృష్ణని అధ్యక్షత వహించారు.

పరిషత్తు అధ్యక్షులుమాట్లాడుతూ విద్యార్థుల దేశ భక్తిని కొనియాడారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ ఎ. రాయపరాజు కూడా ప్రసంగించారు.

* * దినఫలం * *

మాతృ వ్యవహారాలకు : డిసెంబరు 8 బుధవారం—తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 9 గురువారం—తిథి మంచిది. రాత్రి గం. 9.31 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు : డిసెంబరు 8 బుధవారం తిథి మంచిదికాదు. నక్షత్రం పాపాస్యం (శుభయోగం మంచిది)

9 గురువారం—తిథి మంచిది. రాత్రి గం. 9.31 వరకు నక్షత్రం మంచిది (వ్యతీపాతయోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు. (కాలయోగం మంచిదికాదు)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం

డిసంబరు8 —ఈ సంవత్సరంమీ జీవితంలో చాలా ముఖ్యమైనది కానుంది. ఇంత వరకు కేవలం ఆశయాలుగా మీ ఊహలలో ఉన్న విషయాలు యిప్పుడు కార్యరూపాన్ని ధరించగలవు. వ్యాపారంలో మీకు సుస్వరాలు ఊహించగల హామీలు వస్తాయి. వృత్తిలో ఆదాయం అంతగా కూడా పెరుగుతాయి. ఉద్యోగంలో ఉన్నత స్థానం కోసం చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉన్నా, సాహసముతోకూడిన వ్యవహారాల్లో జాగ్రత్త తగదు. ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీకు గౌరవాన్ని పొందగలరు. విద్యార్థులకు కొంచెం శ్రమ మీద క్లాసురావచ్చును.

8-12-1965 బుధవారం

శుభ సం. 1887 మార్గశిరమాసం 17

మేషం

రావలసిన డబ్బు సమయానికి అందడం వలన అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ప్రయాణాల్లో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది. ఆశ్విని నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృషభం

మీరు కొన్ని సందేహాలకు గురి కావడం వలన యే పని సాహసించి చేయలేరు గాని ప్రయత్నించిన ప్రతి పని నెరవేరగలదు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

ఈ మాసం కూడా అనుకూలంగా ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు వస్తాయి. పుణ్య కార్యాలు చేస్తారు. పునర్వసూ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వ్యాపారంలో మీరు ఇచ్చినవరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆశ్లేష నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

వృత్తి వ్యాపారాల్లో మీ చాకచక్యమే అనుకూలతను సాధించి గలదు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆరోగ్యం సౌమ్యంగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు. మఘా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

కన్య

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు ప్రమాదకరమైనవి. రావలసిన డబ్బు మీద ఆదాయపరిమితి వాగ్దానాలు చేయడం తగదు. హస్త నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

తుల

భారీ ఎత్తున చేసే వ్యాపారాల్లో కొన్ని అవకాశాలు కన్పిస్తాయి గాని అవి కార్యరూపాన్ని ధరించవు. వృత్తిలో మీతాలాకు సమస్యలే మిమ్మల్ని దోషం చేయవచ్చును. అధిక వ్యయం చేస్తారు. విశాఖా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీరు చేయవలసిన ముఖ్యమైన వ్యవహారాలు యీ దినం పూర్తి చేయడం మంచిది. రాజకీయ వ్యవహారాల్లో క్రమ మీద అనుకూలత లభిస్తుంది. విలాస వ

చంద్రమండలంపై మెల్లగా శాస్త్ర పరికరాలు దింపడంలో నాల్గవసారి రష్యా వైఫల్యం

మాస్కో, డిసెంబరు 7

చంద్రమండలంపై పరిశోధనాప్రభావాన్ని మెల్లగా దింపేందుకు సోవియట్ యూనియన్ యీ సంవత్సరంచేసిన నాల్గవ ప్రయత్నం నేడు కొద్దిలో తప్పిపోయింది.

చంద్రమండలం చుట్టుతిరుగుతూన్నై బిగ్ నవ యంత్రాన్ని, అంతకుముందు అన్నిదశలలోను యీసారిలోనూ సాధనంలోని మెల్లగాదింపే యంత్రం బాగానేపనిచేసిందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

చంద్రమండలంచుట్టుతిరుగుతూన్నై యానా—8 మాస్కో కాలమానం ప్రకారం గతరాత్రి 12 గం. 51 ని. 30 సెకండ్లకు దిగింది. అది 12—50 గంటలకు దిగుతుందని అంతకుముందు టాస్ ప్రకటించింది.

ఈ సాధనను గత శుక్రవారంనాడు ప్రయోగించారు.

ఈ పరిశోధనద్వారా, చంద్రమండలంపై పరిశోధన సాధనాన్ని మెల్లగా దింపడంలో రష్యా ఒక అడుగుముందుకు వేసింనని నేడు మొదటిన టాస్ ప్రకటనతో పేర్కొన్నారు. ఆ సాధనం దిగడానికి వారు చెప్పినసేళ, దిగిన వేళలనుబట్టి రష్యన్‌లు సాధించిన విజయాన్ని అంచనావేయవచ్చు.

పారాచూట్ సహాయం లేకుండా 1552 కిలో గ్రాముల అంతరిక్ష నౌకను దింపే పద్ధతిలో రష్యన్ శాస్త్రజ్ఞులు ప్రాథమ్యం సంపాదించారని ఈ ప్రయోగం ద్వారా ఋజువు అవుతుంది. గాలి లేని చంద్ర మండలంపై పారాచూట్‌ల వినియోగం ఏదీ లేదు చంద్రమండలంపై దింపడానికి రష్యా, అమెరికా నిపుణులు ఎదుర్కొంటున్న పెద్ద యిబ్బందులలో ఇది ఒకటి.

చంద్రమండలంపై మెల్లగాదింపేందుకు లూనా—9ని రష్యా నాల్గవ ప్రయత్నంగా ప్రయోగించింది ఇది చంద్రుని సమీపించేవరకు మెల్లిగా దింపే యంత్రాంగం బాగానే పని చేసింది కాని ఆఖరు దశలో ఇది పాడయి పోయింది

ఫ్రాన్స్‌చే ఉపగ్రహ ప్రయోగం

వాండెన్‌బర్గ్ (కాలిఫోర్నియా), డిసెంబరు 6—ఫ్రాన్సు మొదటిసారిగా తమ శాస్త్రీయ పరికరాలు ఉపగ్రహం—ఎస్. ఆర్.1—ను చే డిక్కడ అమెరికన్ రాకెట్ సహాయంతో ప్రయోగించింది

దీనిని - గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం 21 05 గంటలకు ప్రయోగించారు. ప్రారంభంలో ఇది జయప్రదమైనట్లుగానే కనిపించింది.

దీనిని ప్రయోగించిన ఒక నిమిషం ఎనిమిది సెకండ్ల అనంతరం రాకెట్ మొదటి దశ ఉపగ్రహంనుంచి విడిపోయింది. అంతా సవ్యంగా వున్నట్లే గోచరించింది.

జెమినీ-7 లో దుస్తులమార్పు

ఫ్లోరిడా వెల్ సాహస చర్య

కేప్‌కెనడీ, డిసెంబర్ 6: జెమినీ—7 రోదసీనౌకలోని ఇద్దరు అమెరికన్ వ్యోమగాములలో రెండవవాడయిన జేమ్స్‌లోవెల్ తన రోదసీ యాత్రకు చెందిన దుస్తులను తీసివేసి, ప్రత్యేకంగా తయారు చేసిన లోతుప్పుదుస్తులతో ప్రయాణం చేస్తున్నాడని ఇక్కడిలోదస్ పరిశోధనాకేంద్రం అధికారులు తెలియజేశారు

జెమినీ—7 ప్రధాన చోదకుడయిన ఫ్రాంక్‌బోర్మన్ మాత్రం ముందు భద్రత చర్యగా ఇంకాలోదస్దుస్తులనే ధరించిఉన్నాడ

—:o:—

బ్రిటిష్ సేనల కోసం అభ్యర్థన

జాంబియా ఉపసంహరించుకొన్నట్టు వార్త

లండన్, డిసెంబరు 6 : రొడీషియా పరిహద్దుపై ఉన్న కారిబా ఆనకట్టను పరిరక్షించే నిమిత్తం బ్రిటిష్ సేనలను పంపాలన్న అభ్యర్థనను జాంబియా అధ్యక్షుడు కెనత్‌కాండా ఉపసంహరించుకొన్నారని ప్రభుత్వ వర్గాలవారు నేడిక్కడ చెప్పారు.

నిన్ననే లుసాకా నుంచి తిరిగి వచ్చిన కామన్వెల్త్ శాఖామంత్రి ఆర్థర్‌బాటమ్‌లీ నేడు ప్రధాని విల్సన్‌కు కలుసుకొని సైనిక విషయాన్ని గురించి, రొడీషియా సంక్షోభానికి సంబంధించిన ఇతర పరిణామాలను గురించి నివేదించారు

సేనలను జాంబియా పరిహద్దులకు అవసరమైనపుడు పంపించడానికి బ్రిటన్ తిరస్కరించడంతో, పదాతిదళాలను పంపించాలన్న కోర్కెను శ్రీ కాండా ఉపసంహరించుకొన్నట్లు తెలిసింది

అయితే అధ్యక్షుడు కాండాకి అవసరమని భావించినప్పుడు ఈ సేనల సమస్య తిరిగి ప్రస్తావనకు రావచ్చును.

జాంబియా ఖండన

లుసాకా, డిసెంబర్ 6 : కారిబా జలవిద్యుత్ కేంద్రాన్ని పరిరక్షించడానికి బ్రిటిష్ సేనలను పంపించాలన్న కోర్కెను అధ్యక్షుడు కెనత్‌కాండా ఉపసంహరించుకొన్నట్లు వార్తలను జాంబియా ప్రభుత్వ ప్రతినిధి ఖండించారు.

చిత్తూరులో బట్టలు జైపూర్‌లో జాతీయ కాంగ్రెసు మహాసభ ఏర్పాటుకు నిర్ణయం

జైపూర్, డిసెంబరు 7—వచ్చే జాతీయ కాంగ్రెసు వార్షిక మహాసభ అనుకున్నట్టు చిత్తూరులో గాక జైపూర్‌లో జరుగగలదు. ఈ స్థల నిర్ణయంలో మార్పును రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించింది. అంతకు పూర్వమే ఈ విషయమై ముఖ్యమంత్రి సుఖాడియా ప్రధానితో చర్చించారు.

సాధ్యమైనంత పొదుపు చేయాలనే ఈ నిర్ణయం చేసినట్టున్నట్లు ప్రకటించబడింది. వార్షిక మహాసభలు జనవరి 18 నుంచి 21 వరకూ జరుగుతాయి.

కాంగ్రెసు కార్యవర్గం జనవరి 18 వ తేదీ సమావేశమవుతుంది.

గాంధీ చర్కా

విజయవాడ, డిసెంబరు 6: విజయవాడ వాస్తవ్యులు శ్రీ ఎం. చలమేశ్వరరావు గత 30 సంవత్సరాలనుండి దీక్షతో చేసిన కృషి ఫలితంగా ఒక క్రొత్త మాడల్ చర్కా వెలుగులోకి రాబోతుంది. దీనికి 'గాంధి చర్కా' అని నామకరణం చేయబడింది. అంబర్‌చర్కా కున్న క్లిష్టమైన యంత్రాంగం ఏమీ దీనికి లేదు. ప్రతివారు అతి సులభంగా దీన్ని వాడుకోవచ్చు. ఖరీదు అతి చౌక. 5 రూపాయలు మాత్రమే.

ఈ చర్కాను గాంధిజికి 1937 లోనే ప్రదర్శించారు. 20 సంవత్సరాల క్రితం విశాఖపట్టణంలోని 'స్టెర్‌కాప్సన్' లో జరిగిన వ్యవసాయప్రదర్శనంలో యీ చర్కా ప్రదర్శింపబడింది. పండిత నెహ్రూ ఈ చర్కాను 1936 లో శ్రీ తెన్నేటి విశ్వనాథం యింట్లో చూచారు. గత జులైలో హైదరాబాద్‌లో రాష్ట్రపతి రాధాకృష్ణన్ కూడా యీ చర్కాను పరిశీలించారు. కాని శ్రీ చలమయ్య ఎంత ప్రయత్నించినా ఖాదీకమీషన్ ఎదుట ప్రదర్శించటం యింతవరకూ జరగలేదు. రాష్ట్రపతి పరిశీలించినతరువాత ఖాదీ కమిషన్‌వారు యీ చర్కా విషయం విచారణ సాగించారు.

బొంబాయి, డిసెంబరు 7 : వారంరోజులుగా ఎయిర్ ఇండియా పనివారలు అవలంబించిన "నిబంధనల ప్రకారం పని" చేసే పద్ధతివలన, శాంతాక్రూజు విమానాశ్రయంలో విమానాల రాకపోకలు అవ్యవస్థ అవటమేకాకుండా ప్రయాణీకులు కష్టనష్టాలు పడ్డారు. ఇబ్బందులకు లోనవుతున్నారని అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

చైనా లాంగకవాతే సోవియట్సుకూటమి వెలి

త్వరలో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ సమావేశం ఏర్పాటుకు రష్యా సన్నాహాలు

మాస్కో, డిసెంబరు 7 : వచ్చే వసంత కాలంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ సమావేశాన్ని ఒకటి ఏర్పాటుచేసి, సమిష్టి కార్యాచరణ విధానాన్ని రూపొందించాలని సోవియట్ యూనియన్ యోచిస్తున్నదని, ఆ కార్యక్రమాన్ని ఆమోదించవలసిందిగా చైనాను సవాలు చేయటం జరుగుతుందని నిన్న ఇక్కడ లభిస్తున్న వర్గాలవారు పేర్కొన్నారు.

1966 మార్చి 29 వ తేదీన జరుగనున్న 23 వ సోవియట్ పార్టీ కాంగ్రెసుకు ముందుగా ఏర్పాటు కానున్న ఈ సమావేశం చైనా—సోవియట్ తగాదాను ఒక కొలిక్కి చేరుస్తుందని వారు వివరించారు. కార్యాచరణ విధాన ప్రకటనను చైనా తిరస్కరిస్తే, "దానిని సోషలిస్టు కూటమినుంచి గెంటి వేయటం జరుగుతుంద"ని కూడా వారు చెప్పారు.

ఈ ప్రకటన ప్రధానంగా వియత్నాం విధానానికి సంబంధించి ఉంటుందని, అయితే సోషలిస్టు కూటమి, కమ్యూనిస్టు ఉద్యమాల కార్యాచరణ తాలూకు సర్వతలాంశాల ప్రస్తావన కూడా ఇందులో ఉంటుందని, తెలియవచ్చింది.

సోవియట్ ఎత్తుగడతో సంబంధంకల అన్ని పార్టీలతోనూ, ఈ సంవత్సరం అక్టోబరు, నవంబరు మాసాలలో సన్నిహిత సమాలోచనలు జరిపిన అనంతరమే ఈ నిర్ణయానికి—దీని వల్ల చైనా ఏ కాకి అయ్యే అవకాశం ఉన్నా—తెగుకొనటం జరిగిందని కూడా తెలుస్తోంది.

ఇటీవల కాలంలో 60 కి పైగా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి వర్గాలు మాస్కో వచ్చాయని సోవియట్ పార్టీ కేంద్ర సంఘం అధ్యక్షతలోని ఒక అకాడమికి డైరెక్టరుగా పని చేస్తున్న సిద్ధాంత కర్త శ్రీ యూరీ ఫ్రోల్సేవ్ చెప్పారు.

రాజస్థాన్ రంగంలో సైనిక చర్యలు

కొనసాగే అవకాశం కలదని ఉథాంట్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్), డిసెంబర్ 6 : రాజస్థాన్ రంగంలో యుద్ధ విరమణ సమర్థవంతంగా అమలు జరుగడం లేదని, అందుచేత అక్కడి భారత్, పాకిస్థాన్‌ల మధ్య సైనిక చర్యలు కొనసాగే అవకాశాలు కలవని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు భద్రతా మండలికి సమర్పించిన ఒక నివేదికలో పేర్కొన్నారు.

రాజస్థాన్ రంగంలోని భారతీయ చౌకీలపై పాక్ సైనికులు గత శుక్రవారం నాడు పెద్ద ఎత్తున దాడి చేశారన్న భారత్ ఫిర్యాదును పురస్కరించుకొని, సమితి పరిశీలక బృందం ప్రధానాధికారి మేజర్ జనరల్—బ్రూస్ మెక్డొనాల్డ్, పరిస్థితిని పరిశీలించి, ఉథాంట్‌కు తన అభిప్రాయాలను పంపారు.

పాకిస్తానీ సేనలను అంతర్జాతీయ పరిహద్దు ఆవలకు గెంటి వేయాలని భారత్ కృత నిశ్చయంతో ఉండడం వల్లను, కోల్పోయిన స్థావరాలను ఆక్రమించుకొనడానికి పాకిస్తాన్ అంత పట్టుదలతోనూ ఉన్నందువల్ల ప్రస్తుత పరిస్థితి ఉల్బణమైనదని జనరల్ మెక్డొనల్డ్ తెలిపారని ఉథాంట్ తన నివేదికలో వివరించారు.

—:o:—

నిర్బంధ సైనిక సమీకరణ

చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 : సమాజంలోని అన్ని వర్గాలకూ చెందిన యువకులు, రక్షణ కృషిలో, యితోధికంగా పాల్గొనేలా చూసేందుకు, పరిమిత ప్రాతిపదికపై నిర్బంధ సైనిక సమీకరణను ప్రవేశపెట్టే ప్రతిపాదనను జాతీయ రక్షణ మండలి సైనిక వ్యవహారాల సంఘం, గత రెండు సమావేశాలలోనూ చర్చించిందని, రక్షణ మంత్రి శ్రీ చవాన్ నేడు రక్షణమండలి సమావేశంలో చెప్పారు.

అయితే ఈ ప్రతిపాదనలో ఎన్నో చిక్కులున్నవని, అందుచేత జాగ్రత్తగా పరిశీలన జరపవలసి ఉన్నదని, ఆయన అన్నారు.

సమావేశానికి ప్రధానిశాస్త్రి అధ్యక్షత వహించారు.

ప్రధాని ప్రసంగిస్తూ, పాకిస్తాన్, చైనాలతో ఒకసారి యుద్ధం చేయవలసి వస్తే, అది తీవ్రమైన పరిస్థితే కాగలదని, అయితే ఆ సవాలును కృత నిశ్చయంతో ఎదుర్కొనగలమని తాము విశ్వసిస్తున్నామని అన్నారు.

—:o:—

నాథులావరకు చైనాచే రహదారి నిర్మాణం

సిక్కిం మహారాజు వెల్లడి

గాంగ్‌టాన్, డిసెంబర్ 6 : చుంబి లోయలోని ఒక ప్రదేశం నుంచి, నాథులా కనుమ పాట భాగం వరకూ, కార్లు నడవడానికి వీలైన రోడ్డును, గత నాలుగైదు నెలల్లో, చైనీయులు నిర్మించారని, సిక్కిం మహారాజు హోగ్యాల్ పాల్డెన్ తొండప్‌సంగ్యాల్ నేడు పత్రికా విలేఖరులతో చెప్పారు.

టిబెట్‌కు, సిక్కింకు ఉన్న తూర్పు, ఉత్తర పరిహద్దులకు అత్యంత సమీపానికి, చైనీయులు వచ్చారని ఆయన అన్నారు.

పరిహద్దులోని పెక్కు ప్రాంతాలలో చైనీయులు త్రవ్వకాలు సాగిస్తున్నారనీ, చుంబీ టాంగ్‌లో ఉన్న తమ దళాలను పటిష్టం చేసుకుంటున్నారని ఆయన వెల్లడించారు.

యూనివర్శిటీల బిల్లుపై చర్చలు

(1 వ పేజీ తరువాయి)

ఏకగ్రీవమైన అభిప్రాయాన్ని వెల్లడించింది.

బోర్డుకు అనుబంధం చేసేందుకై ప్రస్తుతంవున్న నిబంధనలు కేంద్ర, విశ్వవిద్యాలయాల అనుబంధ ప్రతిపత్తిని తీసివేయటం అవసరమవుతుందని సంఘం అభిప్రాయపడిందని, శ్రీ చాగ్లా అన్నారు. ఏమైనా, ఈ విషయాన్ని, ఒక ఉప సంఘం పరిశీలించి, వచ్చే సంవత్సరారంభంలో జరుగనున్న బోర్డు వార్షిక సమావేశంలో, నివేదికను సమర్పించాలని సంఘం నిర్ణయించింది

ఈ సమస్యను వివరించేందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధి వర్గమొకటి, అంతర్విశ్వవిద్యాలయాల బోర్డు స్థానాలు సంపూర్ణీకరణం డిసెంబరు 25 వ కలుసుకున్నది. వారు డిసెంబరు 12 వ తేదీన కేంద్ర విద్యామంత్రిని కూడా కలుసుకున్నారు.

ఈ సమస్యను ఆంధ్రముఖ్యమంత్రితో యిదివరలోనే ప్రస్తావించామని, ఆయనకు లేఖ కూడా వ్రాశామని, శ్రీ చాగ్లా చెప్పారు. అందుకు బదులుగా, 1964 అక్టోబరులో జరిగిన విద్యావేత్తల, శాసనసభ్యుల, అధికారుల సమావేశం అభిప్రాయాలను గౌరవించి మూడు సవరణ బిల్లులను రూపొందించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ప్రధానమైన అభ్యంతరాన్ని తొలగించేందుకు బిల్లులో కొన్ని మార్పులు చేసినట్లు తెలియజేస్తూ, డిసెంబర్ 1 వ తేదీన ఆంధ్ర ముఖ్యమంత్రి వ్రాసిన లేఖను విద్యామంత్రి ప్రస్తావించారు. ఉపాధ్యక్షులను తొలగించటానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అధికారం నిష్ప్రయోజనం, పైగా కోర్టు న్యాయమూర్తి విచారణ జరిపి తేల్చినట్టు అలాంటి తొలగింపు జరగదని తెలియజేయబడింది. ఇది బిల్లులో మెరుగుపరచేదని శ్రీ చాగ్లా అన్నారు.

సభాధ్యక్షులు జాకీర్‌హుసేన్: "ప్రభుత్వం విచారణ జరిపించవచ్చు."

శ్రీ చాగ్లా: "మనవిశ్వవిద్యాలయాలు ప్రభుత్వ శాఖలుగా మారాలని మేము కోరటం లేదు. విద్యారంగంలో పూర్తి స్వయం నిర్ణయాధికారం ఉండాలి."

విశ్వవిద్యాలయాల విశాల సంఘం, బిల్లును వ్యతిరేకించాలని సూచిస్తూ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని ఆంధ్రప్రభుత్వానికి సంపినట్టు శ్రీ చాగ్లా అన్నారు. కేంద్రం పంపిన సందేశం, రాష్ట్ర ప్రభుత్వం బిల్లును వాయిదావేసిందా అని డాక్టర్ రాధాకృష్ణన్ అడగ్గా, "నాకు తెలిసినంతవరకూ లేదు" అని శ్రీ చాగ్లా చెప్పారు.

తమ అనుభవంలో ఉపాధ్యక్షులుగా పనిచేసేందుకు ఈ బిల్లువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కావలసినంత అధికారం లభించిందనీ, అలా జరగకుండా ప్రభుత్వం జాగ్రత్త తీసుకున్నదనీ శ్రీ పి.కె. కుమరన్ ప్రశ్నించారు.

విశ్వవిద్యాలయాల విషయంలో చట్టం తీసుకువచ్చేప్పుడు ఒక సంప్రదాయాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రులు సూచించినపుడు, విద్యామంత్రిత్వశాఖను, విశ్వవిద్యాలయాల సలహాల సంఘాన్ని సంప్రదించాలని చెప్పామని, శ్రీ చాగ్లా అన్నారు.

విశ్వవిద్యాలయాల విద్య రాష్ట్రపరిధి పరిధిలోనిదనీ, అయితే పోర్టు ఒకే రకమైన ప్రమాణాలుండవలసి నిరాలంబంగా కొనసాగుతుందని శ్రీ చాగ్లా చెప్పారు. దురుద్దేశపూర్వకంగా, ముందుగా సంప్రదించకుండా ఈ బిల్లును ప్రవేశపెట్టలేదన్నారు. "బిల్లును ఆమోదించటం కూడా జరిగిపోయి తెలియస్తున్నది. నమస్కార మను అనాలంటే తెలిసారో లేదో తెలియదు" అన్నారాయన.

శ్రీ ఎమ్. ఎస్. గోపాలనాయర్ ప్రభుత్వ సమాధానమిస్తూ, బిల్లును వ్యతిరేకంగా, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తీవ్రమైన ఆందోళనలు చెలరేగేందు అవకాశం ఉన్నదనే విషయం ఆంధ్ర ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చామని శ్రీ చాగ్లా అన్నారు.

మూడు ఆంధ్రవిశ్వవిద్యాలయాల ప్రతిపత్తి లేదు అయితే, విద్యార్థుల పరిస్థితి ఏమవుతుందని శ్రీ పి. కె. కుమరన్ ప్రశ్నించారు.

ఆహార ధాన్యాల దిగుమతి

(1 వ పేజీ తరువాయి)

సమాధానంగా శ్రీ సుబ్రహ్మణ్యం లేలియజేశారు.

దేశంలో మరిన్ని ఎరువుల కర్మాగారాలు నెలకొల్పేందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదని వీలయినంత త్వరగా కర్మాగారాలు ప్రభుత్వ రంగంలోనే నెలకొల్పడం జరుగుతుందని, అసరమని భావించిన మేరకు ప్రయివేట్ రంగంలో కూడా స్థాపించ గలరని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఈ సందర్భంలో విదేశ సహకారానికి సంబంధించి ఎలాంటి విధాన నిర్ణయాన్ని తీసుకొనాలో ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, త్వరలోనే ఒక నిర్ణయం సంధనమని ఆశిస్తున్నామని అయన చెప్పారు.

ఆహార మంత్రి ప్రకటించిన ఉత్పత్తి కార్యక్రమంలో మరికొన్ని ప్రధానాంశాలు యివి :

(1) ప్రతి రాష్ట్రంలోను రెండువేల నుంచి అయిదువేల ఎకరాలకు ఒక విత్తనాల క్షేత్రం చొప్పున ఉంటుంది. ప్రభుత్వ యాజమాన్యంలో ఉండే ఈ క్షేత్రంలో అధిక ఫలసాయాన్ని యిచ్చే విత్తనాలను తయారు చేస్తారు. ఇందుకు అవసరమైన విదేశమారకపు ద్రవ్యాన్ని ప్రభుత్వం అధికం చేయగలదు.

(2) విదేశమారక ద్రవ్యాన్ని కేటాయించడంలో క్రిమి సంహారక రసాయనాలకు ప్రాముఖ్యాన్ని యివ్వడం జరుగుతుంది.

(3) పెక్కు ప్రాంతాలలో ప్రస్తుతం ఉన్న నీటిపారుదల వసతులను ఆధునికం చేసే కృషిని వేగపడుతాయి.

(4) సహకార సంఘాలు దృఢంగా ఉన్న రాష్ట్రంలో వ్యవసాయం పరివర్తన సంక్షోభాలను నెలకొల్పుతాయి.

(5) వ్యవసాయ విస్తరణ వ్యవస్థను పటిష్టం చేస్తారు.

దీర్ఘకాలికమైన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు జరపడం కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించడం అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

కేంద్ర, ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖను వాలవరకు పునర్వ్యవస్థీకరించనగిగదని ఆయన అన్నారు.

రాజ్యసభలో చర్చ ప్రారంభం

శ్రీ సుబ్రహ్మణ్యం ఆ తర్వాత రాజ్యసభలో ఆహార పరిస్థితిపై చర్చను ప్రారంభించారు. నాల్గవ ప్రణాళికా కాలంలో దేశ అర్థికవృద్ధిలో వ్యవసాయానికి అత్యున్నత ప్రాధాన్యాన్ని యివ్వడానికి ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన పునరుద్ఘాటించారు.

నాల్గవ ప్రణాళికలో వ్యవసాయానికి 2400 కోట్ల రూపాయలను కేటాయించినదని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, పెట్టుబడిని ఏ మాత్రం లగ్నీంచరాదని ప్రభుత్వం భావిస్తోందని ఆయన తెలిపారు.

—:o:—

ఆంధ్రనుంచి వెళ్ళే మోటారు శకటాలు

మద్రాసులో సుంకం మినహాయింపు

మద్రాసు, డిసెంబర్ 7 : ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఆంధ్రకు వెళ్ళిన మోటారు రవాణా శకటాలు ఉభయ రాష్ట్రాల మధ్య ప్రయాణంచేసినప్పుడు మద్రాసు రాష్ట్రంలో మోటారు పన్ను చెల్లింపు రశీదు మీద సుంకం పొందినప్పుడు తిరిగి అక్కడ పన్ను చెల్లించవలసిన అవసరంలేదు. ఈ మినహాయింపు ఏర్పాటు కొన్ని షరతులకు లోబడి 1—10—65 నుంచి అమలులోకి వస్తుందనీ అంతకు పూర్వం ప్రయాణాలకు ఇది చెల్లదనీ 30—9—65 వరకు ఈ ప్రయాణాలకుగాను మద్రాసు రాష్ట్ర పన్నును చెల్లించవలసి ఉన్నదనీ.

హైదరాబాదులో శ్రీ నంబూద్రిపాద్

హైదరాబాదు, డిసెంబర్ 7 : అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ సహకార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్, రాష్ట్రప్రభుత్వం ఆజమతి మీద జంట నగరాల జైళ్లలో ఉన్న అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలను కలుసుకున్నట్లయితే విమానంలో ఢిల్లీ వెళ్లారు. అయన నిన్న ఇక్కడకు వచ్చారు.

కడపటి డిటెన్యూను మర్యాదపూర్వకంగా చూచి వెళ్ళారని తెలుస్తున్నది. డిసెంబర్ 6 నుంచి 11 వరకు ఢిల్లీలో జరిగే పార్టీ పార్లమెంటరీ సమావేశంలో శ్రీ నంబూద్రిపాద్ పాల్గొంటారు.

విశాఖ నుంచి ప్రధాని ప్రయాణం

హైదరాబాదు, డిసెంబర్ 7 : ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి డిసెంబరు 12 రాత్రి 8 గం. లకు విశాఖపట్టణం నుంచి విమానంలో బయలుదేరి న్యూఢిల్లీ వెడతారు. అందువల్ల డిసెంబర్ 13వ విశాఖపట్టణంలో వారికి ఏర్పాటు చేసిన కార్యక్రమం రద్దు అయింది.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు ఉత్సవాలు

హైదరాబాదు, డిసెంబరు 7: ఆంధ్ర నాటక కళాపరిషత్తు 25 వ వార్షిక మహోత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి డిసెంబరు 9 వ తేదీ ఉదయం 9.30 గంటలకు రవీంద్రభారతిలో ప్రారంభోత్సవం చేస్తారు. డిసెంబరు 9 నుంచి 12 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి.

సుదానుపై ప్రభుత్వం

కుంటితనం నోటీసు

మద్రాసు ప్రభుత్వము 66—67 సంవత్సరపు సుదాను పై సవరణ పరిచయము వ్యాపారులు మీద బుల్లెట్టు పట్టికలు మీద ఆంక్షలు :

1966—1967 సం. రమునకు మద్రాసు ప్రభుత్వమువారు కాటన్ సూత్ర క్రింద మిల్లు వారు తమ స్థావరి సొసైటీలు, స్పిన్నింగ్ మిల్లు జాబితాలు పట్టికలు చేయుటకై నీలు మిల్లు యందర్శ ఒర్కాక్కి గ్రూపులు పేరిట విడిగా దాఖలుచేయ నగలదనుచున్నది.

పరిరు విధ గ్రూపుల సొసైటీలకు పరిమితించిన సెంట్రల్ అమ్మకాల సొసైటీలకు రుసుము తెలియజేయ కేసింగో సొసైటీలకు రుసుము ఏ గుర్తులపరకు, వైరైటీగ్ లవ్ స్పిన్నింగ్ అండ్ ప్రింటింగ్, మిల్ ఒర్కింగ్స్, మద్రాసు—1 వారికే అందుకొనబడును.

గ్రూపు	వివరము
'A'	డ్రాయింగు పిరామిడు (షెల్ కేసులు, డ్రాయింగ్‌బాక్సర, ప్రింటింగ్ క్లాత్‌లు వగైరా)
'B'	స్పెషల్ రైటర్లకు పరికరాలు మరియు చూపిన పేటర్లకు ఉపకరణములు (కార్బన్ పేపర్లు పరికరాలు స్టెన్సిల్ పేపర్లు వగైరా)
'C'	బట్టల్ సామగ్రి (కర్టెనులు, పిల్లులు వగైరా)
	పై 'A. B. C.' కి టెండర్లు అంపు కాపు ఆఖరుతేది : 6 జనవరి 1966.
'D'	వ్రాత పరికరములు (పెన్సిళ్లు, పెన్ హోల్డర్లు, నిబ్బులు, చాక్పు వగైరా)
'E'	మిస్కెలేనియస్ సామగ్రులు (బల్బులు, సాకెట్, కేబులు, హాస్పిటల్, కంట్రాక్టులు ప్యాకింగ్ పనకలు వగైరా.
'F'	పరులు (బ్రాసిలు, చెక్ రైటింగ్ పిన్ వగైరా)
'G'	బాటింగ్ సామగ్రులు (గోల్డు, లేదు పట్టీ (బంబుక్, సుతీలు, వాలర్ (ఫ్లూరోకాట్లు వగైరా)
'H'	రైటింగ్ పేపరు.
	'D' నుండి H వరకు టెండర్లు అంపు కాపు ఆఖరు తేది : 7 జనవరి 1966.

సాంపిల్సు, టెండరు డిపాజిట్లు, టెండరు షరతులు వగైరాల విషయంపై అయిదువివరణ రాబయేవారు అసిస్టెంటు డైరెక్టర్ లవ్ స్టేషనరీ, పబ్లిక్ లైబ్రేరీ, మద్రాస్—1 వారినుండి పొందవచ్చును.

ఎస్. ఎం. నారాయణాచారి, I. A. S
డైరెక్టర్ లవ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, మద్రాస్—1.

పిల్లలు కావలెను

పిల్లలపై మా ఆంధ్రకు సొసైటీలను, పోలీసు సంఘాలు రుసుము కాలముతో మరియు ప్రత్యేకించి వెలకు 175 నుండి 300 వరకు & అంతకుమీద విలువగల బహుమతులు. రకరకాల ఇంకులు శాంపిల్ పంపుతాము. రుసుము పంపగలరు.

Post Box No 1477, Delhi-6

మెషినరీ

S.H. P. ఫిట్టర్, టర్నర్ ఇంజనీర్లకు ఉద్యోగాలు ప్రాబల్ పెట్టి మరియు కర్మాగారాలు—ఇంజనీరింగ్ లోయారు నాజడి మరి. మరియు రుసుము కాబడు బలాలు దొరకును. మిరపకాయలు సంప్రదించండి.

పా ఇంజనీరింగ్ కో.,
334/1, టంబుచెట్టి వీధి, మద్రాసు—1.

ఉబ్బసము

వేగంగా ఉపశమనం ఉబ్బసపు ఉపిరాడక విలయం మాత్రలు పరియోజనము లేకుండా అస్థిరకమయిన తీర్పు, మొండి ఉబ్బసపు వ్యాధులు నయమవుచేయు బడును. లేనిచో మీరు బ్రతుకును ఇవ్వబడును ఉబ్బసపు ప్రపిణ, పల్లెం వెంకటేశ్వర్లు, తెనాలి—2 (గుంటూరు జిల్లా), 14/90 తిరువలిపుండి తెనాలిమీదుగా పంపబడును.

ప్రింటింగ్

సెంటు 120 రు. నుండి 220 రు. జీతములు గల పెట్రోమాక్స్ ఆపరేటర్లగను, పెట్రోగ్రిప్పు లుగను, స్పిన్నలర్సుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, P. U. C; H. S. C. S.S.L.C. and Matric Passed or failed (Boys & Girls) కు శిక్షణ యివ్వబడును. 1రు.ఎం.ఒ. పంపిన పాంపెట్లిస్ అండ్ అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును.

Principal, B.T. and T.T. College.
Brodinet Guntur. 2 (Recd. By Govt)

పేపర్ ట్రాన్సిస్టర్

జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పనిచేసును. అన్నిభాగాలకు గ్యారంటీ. జపాను తయారీ. ఇష్టప్రకారం స్టేషన్లు, సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచంలోని ప్రతి స్టేషనును నిశ్చితంగా వినవచ్చును గ్యారంటీ. వినటానికి సిద్ధంగా ఉంచి టార్చి సెల్స్‌లో మరి చేయును. అమ్మవారి, అందమైన నది. 3 సం. గ్యారంటీ. డీలర్స్ వెం. TR 45 వెల: రు. 68. వి.పి.పి. చార్జీలు రు.6/- కెదర్ కేసు రు. 7.

INDOJAP ARTS (APM-68).
Beat No. 13, Aligarh.

ఆంధ్రపత్రిక
The Andhra Patrika

(Simultaneously published from Madras & Vijayawada)

REVISED RATES

With effect from December 1, 1965

DISPLAY RATES

Inside pages: (Minimum 3 Cm. single column)
Upto 249 Col. Cm. Rs. 5.60 per Col. Cm.
250 Col. Cm and over to be used within 12 months Rs. 4.60 per Col. Cm.

Legal and Public Notices, Municipal and other Local Bodies, Tender Notices, Company Prospectuses and allied Announcements, Election Notices, Trade Mark Notices Etc. Rs. 5.60 per Col. Cm.

Special Positions:
Front Page (Minimum 5Cm. x 2Col.) 50% Extra
Front Page solus (Minimum 25Cm.x3Col.) 100% ,,
Specified Page 25% ,,
Top of advertisement column 25% ,,

Ear Panels: (Size 5 Cm. x 7.5 Cm)
26 insertions in one year each Rs. 50.00
52 insertions in one year each Rs. 40.00

Classified Advertisements (Minimum 4 Lines)
Agents Wanted, Acknowledgment, Business for Sale, Financial, For Sale, Lost, Missing, Public Auction, Wanted Etc. Rs. 1.50 per line

Box No. service and redirection charges Rs. 2.00 Extra

Advertisements other than in Telugu: 50% extra

Advertisements in colour:
Black plus one colour 50% extra
Black plus two

బడుగుదేశాలు స్వశక్తిపై ఆధారపడాలి

—స్వరణ్ సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 7:

అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించడానికి, ప్రపంచశాంతి సాధనకు వివిధ దేశాల ప్రజలమధ్య మంచి అవగాహన, వెనుకబడిన దేశాలలోని ప్రజల జీవన ప్రమాణాల పెంపు ముఖ్యమని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడిక్కడ హెచ్చరించారు.

అనేక దేశాలలో ఉత్పాదక అభివృద్ధి వ్యవస్థ పాతవర్గ ఆలవ సమావేశాన్ని శ్రీ స్వరణ్ సింగ్ ప్రారంభిస్తూ, బాగా అభివృద్ధి పొందిన దేశాలలో ఎన్నో అభివృద్ధి పథకాలు, ప్రారంభంలోని సౌకర్యాలవల్ల ఆ దేశాలలో అభివృద్ధి చాలా వేగంగా జరుగుతున్నదనీ, ఇందులో ప్రపంచంలో కొత్తచిక్కులు ఏర్పడుతున్నాయనీ అన్నారు.

బాగా అభివృద్ధి పొందిన దేశాలు శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్నందున, ఆ దేశాల అభివృద్ధికి వెనుకబడిన దేశాల అభివృద్ధికి సమన్వయం ఏర్పడే అవకాశం ఎక్కువ ఆస్తులోం ఉన్నారు. ఈ పరిస్థితిని తారుమారు చేసేందుకు మొదట బడిన దేశాలు అభివృద్ధి చెందిన దేశాలు ఎక్కువగా ఏమీ కాకపోయినప్పటికీ, ఇందులు సమస్త దేశాలు బడుగు దేశాల సమస్యలు అనాదాలు తీసుకోవాలని ఆయన అన్నారు.

కాని ఉదారదృష్టి పరిత్యజించి, సమస్త దేశాలు ఆలోచించి వైఖరిని అవలంబించడం లేదన్నారు. అయితే వెనుకబడిన దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు సహాయం చేస్తూండడం నిజమే కాని, ఆ సహాయం మరింతగా జరగాలని అన్నారు.

సమస్త దేశాలు ఎంత సహాయం చేసినప్పటికీ, బడుగు దేశాల అభివృద్ధికై వారి ప్రభావం లేకుండా స్వతంత్రంగానే ఉండుంటుంది, అందువల్ల స్వయం అభివృద్ధి జరగాలంటే ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలోని దేశాలు స్వశక్తిపైనే ఆధారపడాలని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. బడుగు దేశాలు ఒక సమాధానానికి వచ్చి, భవుతక, సాంకేతిక సౌకర్యాలు సన్నిహితి పీలయినంత అధికంగా ఉపయోగించుకోవలెనని తగిన పరిస్థితులను సమకూర్చవలెనని ఉన్నదనీ, అప్పుడు ఆ దేశాల అవసరాలనుబట్టి ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చునని అన్నారు.

—:o:—

రెండురోజులపాటు మద్రాసులో కురిసిన కుంభవృష్టి వల్ల తగ్గ ప్రాంతాలన్నీ వాన నీటితో నిండిపోయాయి. తొడలవంటి నీరునిండిన ఒక మురికివీధిగుండా ఈ చిత్రంలో చూడవచ్చును.

మద్రాసు కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు

పంటలు దెబ్బతినే ప్రమాదం

మద్రాసు, డిసెంబరు 6—గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ఇంకా ఇట్లాగే కొనసాగితే మద్రాసు రాష్ట్రంలోని కోస్తా జిల్లాలలో పరిస్థితి బాగా దెబ్బతిని పమ్మనని అధికారవర్గాలవారు తెల్పారు.

రాష్ట్రం తోటట్టు జిల్లాలో పరి దెబ్బ పడుతుగు పొలాలు పనులు ఉన్నందువల్ల పంటలు వరద పాలయ్యే ప్రమాదంలేక పోయినా, కోస్తా జిల్లాలకు అట్టి ప్రమాదం ఉన్నదనీ, అయితే పంటలు మునిగిపోయినట్లు ఇంకా వివరములుంచి వార్తలు అందలేదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా విలేకరులకు ఈ వేళ చెప్పారు.

తిరువళ్ళూరు, తంజావూరు, దక్షిణ అర్కాట్, పుదుక్కోట, రామనాథపురం, తిరుచ్చి జిల్లాలలో నిన్న మొన్నటి భారీ వర్షాలు కన్నులు. తిరువళ్ళూరు, తంజావూరు జిల్లాలలో పిటి పనులు పనులు లక్షల బాగానే నీరు నిలవగా అయింది.

అల్పపీడనం

కేరళ మొదటి ఇన్నింగ్స్ 51, రెండవ ఇన్నింగ్స్ 7 వికెట్లకు 58 పరుగులు, మద్రాస్ మొదటి ఇన్నింగ్స్ రెండు వికెట్లకు 81 పరుగులు.

వర్షం కారణంగా మొదటి రెండు రోజుల ఆటకు అంతరాయం కిన్నదంది. నిన్న చివరి రోజుకూడా 7—5 గంటలకు ఆట సాగేదేమో.

పూనా క్రికెట్ :

లండన్ స్కూల్స్ జట్టుచే 2 వికెట్లకు 166 పరుగులు

పూనా, డిసెంబరు 7 : మహారాష్ట్ర పాటశాల విద్యార్థులకు లండన్ పాఠశాల విద్యార్థులు సాయం చేసేందుకు ప్రారంభమైన క్రికెట్ మ్యాచ్ నేడు అంతి నిరాకు నమయానికి లండన్ స్కూల్స్ జట్టు 2 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. రాబర్ట్ క్రాక్ 84 (నాటౌట్) వాలెస్ 47 నాటౌట్).

రోవర్స్ కప్ ఫుట్‌బాల్ పోటీ

బొంబాయి, డిసెంబరు 6—నే డిక్కడ ఇంటర్ కోడ్ ఫ్యాక్టరీ (కెళలజూరి) జట్టుకు, మిలిటరీకి జట్టుకు మధ్య జరిగిన రోవర్స్ ఫుట్‌బాల్ ఫైనల్స్ పోటీ డ్రా అయింది. ఆటను మరియు అభ్యర్థనమీద నిన్న ఫలితం చేయాలని తెలుపు జట్టు దక్షిణ రోజుల చేయాలి అయినా అయ్యారు.

ఇంటర్ కోడ్ ఫ్యాక్టరీ : జోటేలు, జుబేదర్, కుబుస్సాను, సిద్దూరాడ్ పిన్నింటి, శ్రీరాములు, శ్రీనివాసులు, ఫణిలాల్, లాజులు, కైమెలో, లాజుమూర్తి.

మిలిటరీకి : బాయర్ (కాలిగోపాల్), కృష్ణ, కె. మిశ్రా, కె. లాజర్, మన్సులాల్, జుపాల్ సింగ్, నాయుడు, పాండేజీ, ఛాన్, ఎం. రోజా.

క్రీడారంగం:

హైదరాబాద్‌లో దక్షిణ మండలం అథలెటిక్ పోటీలు

హైదరాబాద్, డిసెంబర్ 6 : నేడిక్కడ హుసేనాసాగర్ స్టేడియంలో మొదలైన దక్షిణ మండలం అథలెటిక్స్ పోటీలలో మరి నాలుగు కొత్త రికార్డులు స్థాపించబడినవి.

హాట్ ఫేవరేట్లు : (పురుషులు) 100 మీటర్లు పరుగు : (1) కె. ఎల్. శాస్త్రి (రైల్వే), (2) రాజశేఖరన్ (రైల్వే), (3) మిలిట్ సింగ్‌పాల్ (ఎ. పి.)

1500 మీటర్లు : (1) జస్వాయల్‌సింగ్ (రైల్వే), (2) ఖుర్షిద్ అహ్మద్ (ఎ. పి.), (3) పి. పణ్ముగం (ఎ. పి.)

400 మీటర్లు హర్డిల్స్ : శోభనాచలం (మద్రాసు, పి. సెబస్టిన్ (ఎ. పి.), వోం ప్రకాశ్ (రైల్వే).

ట్రాడ్‌జంప్ : రాజకుమార్ (రైల్వే), జాసాపాయ్యాల్ (మద్రాసు).

షిట్‌పుట్ : బల్‌బీర్‌సింగ్ (రైల్వే), మిల్ట్ సింగ్ (ఎ. పి.)

4X100 మీటర్లు రిలే : (1) రైల్వేస్ (జి. ఎల్. సాలెక్, రాజశేఖరన్, ఎ. కె. భట్టాచార్య, కె. సుబ్రమణ్యం), (2) ఆంధ్రప్రదేశ్, (3) మైసూరు.

4X400 మీటర్లు రిలే : (1) ఆంధ్రప్రదేశ్ (వి. ఎస్. ప్రభాకర్, ఎస్. కె. దాస్, సెబస్టిన్, పజల్‌సింగ్), (2) రైల్వేస్.

ట్రిపుల్‌జంప్ : భగత్‌పాల్‌సింగ్ (ఆంధ్ర), దాత్వి (రైల్వేస్), రాజకుమార్ (రైల్వేస్).

డిస్కస్‌త్రో : బల్‌దేవ్‌సింగ్ (ఆంధ్ర).

10,000 మీటర్లు : సుహమ్మద్ యూసుఫ్ (రైల్వే), ఠాకూర్‌రాయ్ (ఎ. పి.) తిమ్మయ్య (రైల్వే).

స్త్రీలు : 100 మీటర్లు : (1) హెచ్ హైలాండ్ (రైల్వే), (2) హజల్ హోవర్ (రైల్వే), (3) జయలక్ష్మి (ఎ. పి.)

డిస్కస్‌త్రో : కమలేష్‌సత్వాల్ (రైల్వే), (కె. శోభన్ (రైల్వే), రెమినాక్రిస్టీ (ఎ. పి.)

4X100 మీటర్లు రిలే : రైల్వేస్ (హజాన్ హోవర్, హెచ్ హైలాండ్, ఎల్. గోయిస్, కమలేష్‌సత్వాల్, 2 ఆంధ్రప్రదేశ్.

రంజీ ట్రోఫీ

మద్రాసు - కేరళ పోటీ డ్రా

మద్రాసు, డిసెంబరు 6—మద్రాసు—కేరళ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ పోటీ మరి డ్రాతో అంతమయింది. మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత కూడాను మద్రాసు జట్టుకు అయినదు పొయింట్లు, పరోక్ష బోనస్ పొయింటు ఇచ్చారు. కేరళకు మూడు పొయింట్లు లభించినవి.

మద్రాసు జట్టు కేరళపై గెలుపొందడానికి విఫల యత్నంచేసింది.

ఆట స్కోరు

కేరళ మొదటి ఇన్నింగ్స్ 51, రెండవ ఇన్నింగ్స్ 7 వికెట్లకు 58 పరుగులు, మద్రాస్ మొదటి ఇన్నింగ్స్ రెండు వికెట్లకు 81 పరుగులు.

వర్షం కారణంగా మొదటి రెండు రోజుల ఆటకు అంతరాయం కిన్నదంది. నిన్న చివరి రోజుకూడా 7—5 గంటలకు ఆట సాగేదేమో.

భారత్‌కు పాక్ మైనారిటీల బదిలీ సూచన అసంబద్ధం

వారి శ్రేయస్సుపట్ల పాకిస్తాన్ ప్రభుత్వం బాధ్యత వహించేటట్టు చేయాలని శ్రీ స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 6 : భారత్ లో లేకలోని అల్పసంఖ్యాక వర్గాల శ్రేయస్సు కన్నా జాగ్రత్త వహిస్తుంటుని, అది మన యిలంలో పాకిస్తాన్‌లో మైనారిటీలకు అల్పసంఖ్యాక వర్గాలకు భారతీయ తరలించాలన్న సూచన అసంబద్ధమైనదని కేంద్ర విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో పేర్కొన్నారు.

మైనారిటీలను మార్చివేసే విధానం గురించి భారత్ ఎలా ఆలోచించగలదు అనుకున్నారు.

పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గం ఉక్కడి ప్రభుత్వం ఆమోదించిన "ఆదేశపు విధానం"పై చేసిన లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంలో పార్లమెంటులో శ్రీ స్వరణ్ సింగ్ పైవిధంగా అన్నారు.

శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి మాట్లాడుతూ, పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలు వాళ్ళకు గురిచేయడం, వారిని చేయవలసిన పనులు చేయడం మన్నుకు కారణమవ్వగలదా అక్కడి మైనారిటీలకు బదులు తగ్గిపోతున్నదా అనీ ప్రశ్నించారు. కాగా భారతలో మైనారిటీ బదులు పెరిగిపోతున్నదా అనుకుంటున్నారు. పాకిస్తాన్ తన దేశంలోని అల్పసంఖ్యాకవర్గాలను భారతదేశ పంపివేసి ఉన్నట్లయితే, అది కొంత భారాన్ని మోయకోవాలని వర్గాలకు పనులు చేసిన ప్రకటనను అయన ప్రస్తావించారు. పాకిస్తాన్—తిరుగుబాటు సంధికై సంతకం చేసిన కూడా పాకిస్తాన్ తన మైనారిటీ వర్గాలను తరిమి కొనుక్కున్నదని అయన అన్నారు.

మైనారిటీలను దేశంనుంచి పంపివేయడం సంతోషకరం, పరోక్షమైన పరిణామం, అదేవిధంగా ఇస్లాం పతాకంక్రింద ఇక్కడ పాకిస్తాన్‌లో మరి నూరుగురు ఉన్నారని అయన చెప్పారు.

కొంత మన్నుపరిమాణంలో తూర్పు పాకిస్తాన్‌లో మన్నుమేతర జనాభాను భారతదేశం తరలించవలసిందిగా ప్రభుత్వం కోరుతుందా ? అని శ్రీ పి. ఆర్. చక్రవర్తి (రాం) ప్రశ్నించారు.

ఇటీవల జరిగిన సంఘర్షణ అనంతరం పాకిస్తాన్ తన నిర్బంధంలో వుంచిన భారతీయులను మన్నుంలోనూ మారుమన్నుప్పు విషయంపై ప్రభుత్వం ఏమిచర్య తీసుకొని తలపెట్టిందని శ్రీ ఆర్. వి. బదె (జనసంఘం) ప్రశ్నించారు.

అంతర్జాతీయ చర్చావేదికలో తూర్పు నిపుడు నిర్బంధంలోవున్న ఉభయదేశాల పాకిస్తాన్ మైనారిటీ మన్నుకు ప్రస్తావించి మన్నుకు ప్రభుత్వం ఏమిటి? శ్రీ బి. వి. రాఘవాచారి (రాం) ప్రశ్నించారు.

తూర్పుపాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకవర్గాల మన్నికి ఎలు అందేలు వ్యక్తం చేస్తూ, మన కొన్నుకుంటి మన్నులు ప్రశ్నలు చేశారు.

శ్రీ స్వరణ్‌సింగ్ ఈ ప్రశ్నలకు సమాధాన మిస్తూ, మన్నుల వ్యక్తం చేసిన అందేలను మన్ను ప్రభుత్వానికి పంపుతూతో మన్నని అన్నారు.

ఈ పాకిస్తాన్ ప్రజలందరి గౌరవించే బాధ్యత నిర్వహించడంలో పాకిస్తాన్ ప్రభుత్వం సఫలం కాకపోతే తూర్పుపాకిస్తాన్‌లో మన్నులు పరిస్థితి బాగుపడని అయన అన్నారు.

తూర్పుపాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకవర్గాల నాలు జరిగిన దుష్టలను పొరుగువున సరిస్థితితో బాగా జరిగింపు కష్టసాధ్యమైనట్టిపనిగా అన్నది పరిస్థితులు మారినట్లు అయిన చూస్తున్నారు.

ఈ అల్పసంఖ్యాకవర్గాల సమస్యను అంతర్జాతీయ పర్యవేక్షణకు గానవలాన్న సూచన మేం గురించి అయిన ప్రస్తావిస్తూ, అంతర్జాతీయ సంస్థలను ప్రయోజనం చాలా స్వల్పమని, ప్రభుత్వం తన తేలంలో ఏ వర్గం పట్ల బాధ్యతను సక్రమంగా నిర్వహించిన సాయిగా, అంతర్జాతీయమన్న పేరూ చేయ అంటుకోవలసిన, ఇది చుట్టుప్రక్కలవైన పరిస్థితి అని అయిన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో అల్పసంఖ్యాకవర్గాలు రాష్ట్రపతి విషయంలో అంతర్జాతీయ పెద్దలు అక్కడ ప్రదర్శించిన్నట్టు భారత్ ధాటించినట్లు, అంతరంగిక వ్యవహారాలు అంతర్జాతీయ చేసుకున్నట్లు గౌరవించాయి పక్షం తీసుకున్నట్లు శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

మన్నుకు భారత్ అంటుంటు తాను పరిష్కరించుకోవాలని, పరిష్కారానికై ఇతరుల కొరకు ఎదురుచూడరాదని అయిన అన్నారు.

అల్పసంఖ్యాకవర్గాల బదిలీ సూచన అసంబద్ధమైనదని, దీనిని గురించి భారత్ ఆలోచించరాదని అయిన చెప్పారు.

మహారాష్ట్ర బాధను దృష్టిలో కొంచెపడాలని, పాకిస్తాన్‌నుంచి ఖాళీచేసినవారికి చెందిన కోట్లాది రూపాయల ఆస్తులు ఇంకా ఆ ప్రభుత్వం ఆధీనంలోనేవున్నందున, ఇప్పుడు కొత్తగా వారిని మన్ను పరిహారం అనడంలో అర్థం లేదని అయిన చెప్పారు.

ఇటీవలి సంఘర్షణ సందర్భంలో పాకిస్తాన్ నిర్బంధించిన భారతీయుల మన్నుకు గురించి అయిన ప్రస్తావిస్తూ, పరిస్థితి మెరుగై నపుడు నిర్బంధంలోవున్న ఉభయదేశాల యుద్ధకైదీల మార్పిడి చర్చలు తీసుకొని జరగాలి వస్తాయి.

సరిహద్దు జరాబా రక్షణపట్టిని పెంపొందించేందుకు రాష్ట్రప్రభుత్వాలు చర్యలు తీసుకొంటున్నట్లు అయిన చెప్పారు.

అక్రమ ప్రవేశాల సమస్యను పరిష్కరించేందుకు అస్సాం ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు తీసుకున్నదని, ఇంకా అవసరమైన చర్యలు ఆ ప్రభుత్వం తీసుకొనగలదనివిశ్వాసం తనకు కలదని అయిన చెప్పారు.

పాకిస్తాన్‌లో మైనారిటీల విషయంలో ప్రభుత్వం తన పరిమితిలోవున్న చర్యలన్నింటిని తీసుకొనగలదని అయిన తెలిపారు.

విజయవాడ వార్తలు

రక్షణనిధి వసూళ్లు

కాంగ్రెస్ మహిళావిభాగ కృషి

విజయవాడ, డిసెంబర్ 7 : కృష్ణాజిల్లా కాంగ్రెస్ మహిళావిభాగ కన్వీనర్ శ్రీమతి పోతన అప్పారావమ్మ, విజయవాడ కాంగ్రెస్ మహిళావిభాగ కన్వీనర్లు, శ్రీమతి అయ్యదేవర బాలత్రిపుర సుందరమ్మ, డాక్టర్ పి. లలితా బాయిగారు, నాయకత్వాన మొన్న మధ్యాహ్నం ఇక్కడ దుర్గాపురం, సత్యనారాయణపురంలో దేశరక్షణనిధి, అత్యవసర వస్తువుల సేకరణ కార్యక్రమమును స్థానిక మహిళలు ఇంటింటా తిరిగి ప్రారంభించారు.

శ్రీమతులు పాయల్లి కామేశ్వరమ్మ, సత్యలక్ష్మి సహోదరి, పిల్లలమర్రి ప్రసూనాంబ, మిడ్డెకంటి సుబ్బలక్ష్మమ్మ, కింగంగెట్టి పాపాయమ్మ ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పత్రాలు, లోపాడలకరాలు, నిధి వసూలు చేశారు. 70 ఏండ్ల ముదుసలి శ్రీమతి మద్దెపల్లి అన్నపూర్ణమ్మదువ్వటిసుబ్బరాయుడు పాల్గొన్నారు.

శ్రీ శృంగేరి పీఠాధిపతికి స్వాగతానికి సన్నాహాలు

విజయవాడ, డిసెంబరు 7 : శ్రీ శృంగేరి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్యస్వామి వారు జనవరిలో విజయవాడ పట్టణం విచ్చేయు సందర్భంలో జరగు ఏర్పాట్లు, విషయం ఆలోచించుటానికి యీ సాయంకాలం యిక్కడ గాంధీనగరంలో శ్రీ ధారా మధ్య నారాయణ నివాస గృహం (విజయవాడవారు)లో సభ జరిగింది. అందరికి అందుబాటులో ఉండే స్థలం నిర్ణయించుటానికి చాలాసేపు సమాలోచనలు జరిగాయి. ఇందులు శ్రీయుతులు ఆంజనేయులు పంతులు, మాగంటి మూర్యనారాయణ, మాగంటి సీతారామాంజనేయులు, పల్లెల శ్రీరామమూర్తి, చల్లా కృష్ణమూర్తితో కూడిన ఉపసంఘాన్ని నియమించారు. తాత్కాలికంగా అయిదు స్థలాలు అనుకూలంగా ఉంటాయని నిర్ణయించి అందులో ఆ స్థలాల యజమానులతో సంప్రదించవలని నిర్ణయించినట్లు.

అర్. టి. సి. వర్కర్లకు బోనస్

విజయవాడ, డిసెంబరు 6—రోడ్ రవాణా కార్పొరేషన్ బోనస్ చట్టాన్ని అనుసరించి 1964—65 సంవత్సరానికి ఇవ్వవలసిన బోనస్ సంక్రాంతి పండుగ లోపుగా ఇవ్వాలని ఆర్. టి. సి. కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ వేమూరి జగన్నాథరావు నిన్నటి చేశారు. పారిశ్రామిక సంఘంలో పాల్గొన్న కార్మిక సంఘాలు ఇచ్చిన సర్టిఫికెట్ ఆధారంగా అర్హులైన కార్మికులకు ఆ విధంగా ఇవ్వవలసి వస్తుంది. శ్రీ జగన్నాథరావు వైస్ ప్రెసిడెంట్ ఆర్. టి. సి. మజ్దూర్ సంఘానికి ఇచ్చిన వ్రాతపూర్వక సమాధానంలో ఈ విషయాలు తెలిపారు. శ్రీజగన్నాథరావుగారు సంక్రాంతి పండుగకు ముందు సంఘాలతో సమావేశమై మజ్దూర్ సంఘానికి ప్రకటించారు.

మచిలీపట్నం, డిసెంబరు 6—మచిలీపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుపబడుతున్న ప్రధాన పదుపాయాలు ఆర్థిక కార్యక్రమాలు, సాంఘిక కార్యక్రమాలు జాతి సమైక్యత అన్నవి ఈనాలుగు భాగాలు

ఈ కార్యక్రమం క్రింద ఆహారం, మంచి నీటి సదుపాయాలు విషయంలో ఏగ్రామాలు కాగ్రామం స్వయం పోషకత్వం సాధించేట్లు చూచేందుకు ప్రయత్నిస్తారు. ఆదిగ్రామీణ పరిశ్రమల ద్వారా ఫీలైనంత ఎక్కువ మందికి పని పాటలు కల్పించే యత్నం జరుగుతుంది. అస్పృశ్యతా నివారణను కృషి చేస్తారు. ఈ కార్యక్రమంలో పాటు మద్యనిషేధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలుచేసేందుకు శ్రీ మోరార్జీ దేశాయి నాయకత్వాన మరొక ఉపసంఘం ఏర్పాటు అవుతుంది.

వచ్చే ఏడు జనవరి మాసంలోగా గాంధీజీ శత జయంత్యుత్సవాలను సంబంధించి కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరటం జరిగింది.

వివిధ కార్యక్రమాల అమలుకు రు 1 అక్షరాస్యుల నిధి సేకరణ మంజూరు చేయవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని, గాంధిస్మారక నిధిని కోరాలని సమావేశం నిర్ణయించింది.

దేశవ్యాప్తంగా గాంధీ ప్రబోధాల ప్రచారం

శత జయంతి ఉత్సవ సంఘ నిర్ణయం: అంతర్జాతీయ ప్రదర్శనానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 6 : 1969 లో గాంధీజీ జయంత్యుత్సవాలను ఘనంగా ఢిల్లీలో ఒక అంతర్జాతీయ ప్రదర్శనం, గాంధీజీ జీవిత విశేషాలు, బోధనలుగూర్చి తెలంగాణా, ఏడు భాషలలోనూ సమస్తులు ఏర్పాటు అవుతాయి.

గాంధీజీ శతజయంత్యుత్సవాల జాతీయ సంఘ కార్యవర్గం ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అధ్యక్షతను మొన్న మొదటి సారిగా సమావేశమైనది. 1969 సంవత్సరాన్ని గాంధీజీ శతజయంతి సంవత్సరంగా పాటించవలసిందని నిర్ణయించి ఈ సంఘాన్ని కోరే పనిని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లాకు అప్పగించటం జరిగింది. విదేశాలలో ఈ ఉత్సవాలను నిర్వహించే వివిధ సంస్థలకు సహాయం చేయవలసిందని భారత రాయబారి కార్యాలయాలను కోరటం జరుగుతుంది.

సమావేశంలో ఈ దిగువ నిర్ణయాలుకూడా జరిగాయి: గాంధీజీ రచనలనుగూర్చి, ఆయనకు సంబంధించిన యితర విషయాలను గూర్చి, దేశీయ, విదేశీయ భాషలన్నిటిలోనూ 1969 అక్టోబరు 2 వ తేదీకి పూర్వం వెలువడిన గ్రంథాలన్నీ ఇంగ్లీషులో గ్రంథవివరణ పట్టిక ఒకటి ప్రచురిస్తారు. కలకత్తాలో జాతీయ గ్రంథాలయంద్వారా జరిగే ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, ఎల్. ఆర్. దివాకర్ ఆధ్వర్యం వహిస్తారు.

గాంధీజీ సందేశాన్ని ఇంటింటికి అందజేసేందుకు కట్టుదిట్టమైన కృషి జరుగుతుంది.

దేశంలోని ముఖ్యమైన పట్టణాలన్నిటి లోనూ గాంధీ మ్యూజియంలు ఏర్పాటు అవుతాయి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాంధీ స్మారకసంఘం అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ విద్యామంత్రితో సంప్రదించి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తారు.

గాంధీజీ సూచించిన నిర్మాణాత్మక కార్యక్రమాలు దేశంలో పూర్తిగా అమలుజరిగేందుకు నాలుగు భాగాలుగా ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. మామూలుగా జరిగే ఆర్థిక కార్యక్రమాలు, సాంఘిక కార్యక్రమాలు జాతి సమైక్యత అన్నవి ఈనాలుగు భాగాలు.

దేశంలోని ముఖ్యమైన పట్టణాలన్నిటి లోనూ గాంధీ మ్యూజియంలు ఏర్పాటు అవుతాయి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాంధీ స్మారకసంఘం అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలీ విద్యామంత్రితో సంప్రదించి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తారు.

గాంధీజీ సూచించిన నిర్మాణాత్మక కార్యక్రమాలు దేశంలో పూర్తిగా అమలుజరిగేందుకు నాలుగు భాగాలుగా ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. మామూలుగా జరిగే ఆర్థిక కార్యక్రమాలు, సాంఘిక కార్యక్రమాలు జాతి సమైక్యత అన్నవి ఈనాలుగు భాగాలు

ఈ కార్యక్రమం క్రింద ఆహారం, మంచి నీటి సదుపాయాలు విషయంలో ఏగ్రామాలు కాగ్రామం స్వయం పోషకత్వం సాధించేట్లు చూచేందుకు ప్రయత్నిస్తారు. ఆదిగ్రామీణ పరిశ్రమల ద్వారా ఫీలైనంత ఎక్కువ మందికి పని పాటలు కల్పించే యత్నం జరుగుతుంది. అస్పృశ్యతా నివారణను కృషి చేస్తారు. ఈ కార్యక్రమంలో పాటు మద్యనిషేధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలుచేసేందుకు శ్రీ మోరార్జీ దేశాయి నాయకత్వాన మరొక ఉపసంఘం ఏర్పాటు అవుతుంది.

వచ్చే ఏడు జనవరి మాసంలోగా గాంధీజీ శత జయంత్యుత్సవాలను సంబంధించి కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కోరటం జరిగింది.

వివిధ కార్యక్రమాల అమలుకు రు 1 అక్షరాస్యుల నిధి సేకరణ మంజూరు చేయవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని, గాంధిస్మారక నిధిని కోరాలని సమావేశం నిర్ణయించింది.

గమనిక

ఆంధ్రప్రదేశ్ మహిళలు 7వ తేదీ పంచికలో "స్వర్ణకారులకు బుణాలు" అన్న శీర్షికక్రింద "ఆర్థిక సంవత్సరాలు 1965 అక్టోబరు 31 వ తేదీకాగా దరఖాస్తులు పంపుకోవాలని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియచేసి"నట్లు ప్రచురించటం జరిగింది. దరఖాస్తులు పంపుకోవడానికి ఆఖరు తేది 1965 డిసెంబరు 31 వ తేదీ అని, అక్టోబరు 31 వ తేదీకాదని రాష్ట్ర సమాచార శాఖ తెల్పింది.

పరిశ్రమలు తెల్పే సర్టిఫికెట్లు, లోన్ దరఖాస్తులలో గల నిబంధనల ప్రకారం పరిశీలించబడి, "సిబిల్ అసిస్టెంట్ సర్జన్" జారీ చేసిన సర్టిఫికెట్లనుగాని, పాటశాల అధికారులుండి పొందిన సర్టిఫికెట్ యొక్క భద్రపరచబడిన ప్రతినిగాని, మున్సిపల్ రిజిస్ట్రేషన్ అధికారులుండిగాని, పోలీసు జారీతాలో పేర్కొన్న తేది యొక్క భద్రపరచబడిన ప్రతినిగాని పంపవచ్చు"నని సమాచార శాఖ వివరించింది.



ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ సబ్బులో ఆనందంగా స్నానం చేయండి! మీరు తుళ్లాడంగాను పరిశుభ్రంగాను మరియు ఆరోగ్యంగాను హాయిగాను వుంటారు. మీకు కలిగే అత్యంత ఉత్సాహంవల్ల లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో పుంతవలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీకు తెలిసికొంటారు...

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

ఇం. లా. L. 59-148 T



అత్యుత్తమం, మధుర్ Diabetes రక్తపు పోటు తగ్గించి మధుమేహ అతి విశేషములను చేయును. మేహ మధువులు, చెవు మంటలు, చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులు పోవును. ఉబ్బసం, భగందరం, శ్రీల ముట్టుదోషం, తెల్లకుసుమ, మధుమేహపు తగ్గు మ. అజీర్ణం, మలబద్ధం పోగొట్టి బలం చేయును.

డాక్టరుగార్ని సంప్రదించి వారి సలహాలతో మందులు తీసుకొనవలెను.

పంపిణీదారులు: ఉ. 7 గం. సా. 4 గంటలవరకు మందు కొనుగోలు రు2/—లు

పాలకొల్లు : 9—12—65 రేపటివారి పత్రం
తిరువరూరు : 10—12—65 శంకర కేఫ్
ఏలూరు : 11—12—65 కేసరిపల్లి అంజనేయులు గారి పత్రం
బందరు : 12—12—65 ఇంటి వద్ద
విజయవాడ : 13, 14—12—65 బత్తుల రాజా శేషయ్యగారి పత్రం. సాయంకాలం దాకా
నుంబూరు : 15—12—65 పడిపిత్రేశ్వరుడు భవనం.
తెనాలి : 16—12—65 బత్తుల లాడ్జి
చీరాల : 17—12—65 పడిపి లాడ్జి
ఒంగోలు : 18—12—65 కాపిరాజా
నెల్లూరు : 19—12—65 హోటల్ అజంతా
తిరుపతి : 20—12—65 బాలాజీలాడ్జి
రాజమండ్రి : 21—12—65 ప్రేమాలాడ్జి
చిత్తూరు : 22—12—65 శాంతిమహల్ లాడ్జి
కడప : 23—12—65 అప్పలాచార్యులు హోటల్
కర్నూలు: 24—12—65 వెంకటేశ్వర హోటల్
ఆదోని : 25—12—65 మద్రాసు కేఫ్
రాయదుర్గం: 26—12—65 ప్రజా లాడ్జి
గుంతకల్ : 27—12—65 పద్మావతి లాడ్జి, రేణిగుంట లాడ్జి.
అనంతపురం: 28—12—65 శాంతి మహల్ తిప్పేరుగారు రూరు
హిందూపురం: 29—12—65 నరసప్పగారి ఇల్లు
బెంగుళూరు: 30, 31—12—65 న్యూ వెజిటేరియన్ కెఫెనాథ రోడ్డు.
హైదరాబాద్ : 2, 3—1—66 తాజమహల్ హోటల్, కింగ్‌కోఠి.
వరంగల్ : 5—1—66 హోటల్ నటరాజ్.
ఖమ్మంపెట్టు: 6—1—66 బత్తుల వారి పత్రం
కాకినాడ: 9—1—66 మంత్రిప్రగడవారి పత్రం.
విశాఖపట్నం : 10, 11—1—66 హోటల్ విశాఖ (బత్తుల వారి పత్రం)

డా॥ పెద్